నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
మంగళవారం డిసెంబర్ 31, 2024

న్యూఇయర్ వేడుకలను ..

అర్ధరాత్రి 12.30గంటలలోపు ముగించాలి

ఆంక్షలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

అంబర్ కిషోర్ ఝూ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు కమిషనర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. డిసెంబర్ 31రాత్రి నిర్వహించే వేడుకల సందర్భంగా పోలీసు కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతోపాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని పేర్కొన్నారు.



ఈ వేడుకలను అర్ధరాత్రి 12.30 గంటలలోపే ముగించాలన్నారు. వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదన్నారు. కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతోపాటు సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుందన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వేడుకల సందర్భంగా యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. వేగంగా వాహనాలు నడపడం, రోడ్లపై వెళ్లేవారిని ఇబ్బందులకు గురిచేస్తే సదరు వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయనున్నట్లు చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఆంక్షలను అతిక్రమించే వారి వివరాలను డయల్ 100కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఆంక్షలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఇద్దరు ఎస్సైల బదిలీ

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఎస్సైలను బదిలీ చేస్తూ వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మసాగర్ ఎస్సై యు. నర్సింహారావును సిసిఆర్‌బికి బదిలీ చేశారు. ఐటి కోర్ ఎస్సైగా పని చేస్తున్న పి.రాజ్‌కుమార్‌ను మడికొండ ఎస్సైగా బదిలీ చేశారు.

టీయూ డబ్ల్యుజే జిల్లా అధ్యక్షునిగా నరేందర్ ఎన్నిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్-143) వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్, 14వ డివిజన్ ఎన్టీఆర్‌నగర్ గ్రామానికి చెందిన కోరుకొప్పుల నరేందర్ ఎన్నికయ్యారు. ఆదివారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన టియుడబ్ల్యూజే సమావేశంలో వరంగల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. టియుడబ్ల్యూజే వరంగల్ జిల్లా నూతన అధ్యక్షునిగా కోరుకొప్పుల నరేందర్ ప్రధాన కార్యదర్శిగా వాంకిడి శ్రీనివాస్ కోశాధికారిగా రాపెల్లి ఉపేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన నరేందర్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతిసాగర్, రాష్ట్ర నాయకులు బీఆర్ లెనిన్, సుధాకర్, రాజ్‌నారాయణ, తుమ్మ శ్రీధర్‌రెడ్డి, కక్కెర్ల అనిల్, అరుణ్, అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. వరంగల్ మండలం పైడిపల్లి శివారులోని స్టాలిన్‌నగర్ కాలనీ ప్రజలకు ప్రభుత్వం ద్వారా ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించాలని యాదగిరి డిమాండ్ చేశారు. అనంతరం ఆధార్ కార్డు నెంబర్స్‌తో కూడిన స్టాలిన్‌నగర్ గుడిసెవాసుల లిస్టులను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రవిరాకుల ప్రసంగి, కంది రవి, పట్టే మొగిలి, సదయ్య, శంకరాచారి, సముద్రాల ఇస్తారు, ప్రేమ లత, మనీలా, మాలతి, సంపత్, జ్యోతి, ప్రేమ్, జుబేదా తదితరులు పాల్గొన్నారు.



ఏజె మిల్లు కార్మికులకు నివాస స్థలాలు కేటాయించాలి

- ప్రభుత్వానికి ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక విజ్ఞప్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ

అజాంజహి మిల్లు మూతపడటం వల్ల నష్టపోయిన కార్మికులకు మిల్లు భూములలోనే కొంత భాగాన్ని ఇంటి స్థలాలకు కేటాయించాలని ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం వరంగల్ నగరంలోని అబ్బానికుంట రైతు భవన్ కార్యాలయంలో సోమ రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం సదానందం, శాంతి సంఘం జిల్లా నాయకుడు డాక్టర్ అనిక్ సిద్దిక్, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు సోమిడి శ్రీనివాస్, తదితరులు మాట్లాడారు. మిల్లు స్థలాలలోనే కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన విధంగా మిల్లు కార్మికులకు న్యాయం చేయాలన్నారు. మిల్లు భూములపై జ్యూడిషియల్ ఎంక్వేరీ జరిపించి భూ కబ్జా ద్వారా నుండి రక్షించి ప్రభుత్వ ప్రయోజనాలకు ఉపయోగించాలన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులతో పాటు తెలంగాణ ఉద్యమంలో నష్ట పోయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.స్వాతంత్ర పోరాట సమరయోధులను గుర్తించి పెన్షన్ ఇచ్చినట్లుగానే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన యోధులను గుర్తించాలన్నారు. అనంతరం వరంగల్ తూర్పు, పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేటి సర్వసభ్య సమావేశం రద్దు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్న సర్వసభ్య సమావేశాన్ని భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి విషయమై రాష్ట్రంలో సంతాప దినాలు ప్రకటించనున్నందున్నందున సర్వసభ్య సమావేశాన్ని మేయర్ గుండు సుధారాణి ఆదేశాలతో రద్దు చేయడం జరిగిందని బల్దియా సెక్రటరీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గెలుపే లక్ష్యంగా క్రీడల్లో రాణించాలి

తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

నవతెలంగాణ-వరంగల్



గెలుపే లక్ష్యంగా క్రీడల్లో రాణించాలని తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. వరంగల్ ఓ సిటీలో సోమవారం నుంచి జరుగుచున్న సీఎం కప్పు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలను సందర్శించారు. అనంతరం జిల్లా డీవైఎస్‌వో సత్యవాణి మాట్లాడుతూ సీఎంకప్‌లో రాష్ట్రంలోని 33జిల్లాల పురుషులు, మహిళల జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోకో సెక్రటరీ కృష్ణమూర్తి, గీసుగొండ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పట్టాభి, వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యామ్‌ప్రసాద్, వరంగల్ జిల్లా డీవైఎస్‌వో ఖోఖో కోచ్ అనిల్ పాల్గొన్నారు.

'గృహజ్యోతి' కింద రూ.717.49కోట్ల సబ్సిడీ

13.32 లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్

విద్యుత్ అధికారుల 'పాలం బాట'

'జీరో విద్యుత్ ప్రమాదాలు' వినూత్న కార్యక్రమం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలను హామీగా ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీల్లో భాగంగా 'గృహజ్యోతి' పథకం ద్వారా 200యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించుకున్న వారికి '0' బిల్ ఇవ్వడం ద్వారా ఆర్థిక సాయం చేయడం ప్రారంభించారు. వరంగల్ కేంద్రంగా వున్న టిజిఎన్పీడిసిఎల్ పరిధిలో ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా రూ.717.49 కోట్ల సబ్సిడీని 23.11లక్షల మంది వినియోగదారులకు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కంపెనీ పరిధిలోని 18 జిల్లాల వ్యాప్తంగా 13లక్షల42వేల238 వ్యవసాయ కనెక్షన్‌లకు ఉచిత విద్యుత్‌ను పంపిణీ చేస్తున్నారు. కంపెనీ పరిధిలో ముఖ్యంగా వరంగల్ నగరంలో అన్‌మ్యాన్డ్ సబ్‌స్టేషన్స్‌ను ప్రారంభించారు. సిబ్బంది అవసరం లేకుండానే కంట్రోల్ రూమ్ నుండి మానిటర్ చేస్తూ పలు సబ్‌స్టేషన్లను పని చేయిస్తున్నారు.

మెరుగైన విద్యుత్ సేవలకు టోల్‌ఫ్రీ నెంబర్ 1912

రైతులకు మెరుగైన విద్యుత్ సేవ లందించడానికి కంపెనీ పరిధిలో ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 1912ను ఏర్పాటు చేశారు. ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌ను అన్ని ట్రాన్స్‌ఫార్మర్లపై ముద్రించారు. రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తినా ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాల్సి వుంటుంది.

విద్యుత్ ప్రజావాణి

కంపెనీ పరిధిలో సీఎండీ వరుణ్‌రెడ్డి వినియోగ దారులకు మరింతగా సమస్యలను పరిష్కరించడంలో భాగంగా జూలై మాసంలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నారు. సర్కిల్ ఆఫీసు, డివిజన్ ఆఫీస్, ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీసు, సెక్షన్ ఆఫీసులలో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రతి డివిజన్ ఆఫీసు, ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీసు, సెక్షన్ ఆఫీసులలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సర్కిల్ ఆఫీసులో ప్రతి సోమవారం మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తున్నారు.

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పరిధిలోని 18 జిల్లాల్లోని 23 లక్షల 11 వేల మంది లబ్ధిదారులు 'గృహజ్యోతి' పథకం కింద లబ్ధి పొందారు. రాష్ట్ర ప్రభుత్వం 200యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే విద్యుత్ వినియోగదారులకు '0' బిల్లులు ఇవ్వడం ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నారు. ఈ

23.11 లక్షల మంది వినియోగదారులకు లబ్ధి

పథకంలో కంపెనీ పరిధిలో అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 2.65 మంది వినియోగదారులు '0'బిల్లుతో లబ్ధి పొందారు. ఖమ్మం జిల్లాలో 2.49లక్షల మంది, జగిత్యాలలో 1.94లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకం కింద పెద్ద ఎత్తున లబ్ధి పొందడం గమనార్హం.



విద్యుత్ అధికారుల 'పాలంబాట'

విద్యుత్ అధికారులు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి 'పొలంబాట' కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టారు.ఈ కార్యక్రమంలో వంగిన స్తంభాలు, లూజ్‌లైన్లను సరిదిద్దడం జరుగుతుంది. మోటర్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.లో ఓల్టేజీ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆటో స్టార్టర్లు తొలగించాలని ప్రచారం చేస్తున్నారు.

'జీరో విద్యుత్ ప్రమాదాలు'

జీరో విద్యుత్ ప్రమాదాలు' కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో తక్కువ ఎత్తులో వున్న ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచుతున్నారు. ఎర్తింగ్ సరిగ్గా వుండేటట్లు చర్యలు తీసుకుంటున్నారు. ప్రమాదభరితంగా వున్న సమస్యలను పరిష్కరిస్తున్నారు. హార్వెస్టర్ల వలన ప్రమాదాలు జరిగే అవకాశం వున్న ప్రదేశాలతో పాటు ఎక్కడైతే లైన్లు తక్కువ ఎత్తులో వున్న వాటి స్థానంలో 9.1మీటర్ల స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు.

సర్కిల్	0 బిల్స్	సబ్సిడీ (రూ.కోట్లలో)
హన్మకొండ	1,13,476	36.94
వరంగల్	1,17,896	36.29
భూపాలపల్లి	52,567	14.72
ములుగు	37,980	10.15
మహబూబాబాద్	99,877	26.23
నగామ	87,915	21.89

ఏనుమాముల మార్కెట్‌కు నూతన అధికారులు

- పూర్తికాని పండ్ల మార్కెట్ నిర్మాణ పనులు

- కార్యదర్శి బీవీ రాహుల్‌పై అవినీతి ఆరోపణలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు 2024సంవత్సరంలో పలువురు అధికారులు బదిలీలపై, ప్రమోషన్లపై వచ్చారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో ఉన్నత శ్రేణి కార్యదర్శిగా పని చేస్తున్న బీవీ రాహుల్ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో ఖమ్మం జిల్లా బూర్గంపేట మార్కెట్ కమిటీ కార్యదర్శిగా పని చేస్తున్న పోలెపాక నిర్మల ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా బదిలీపై వచ్చారు. అదేవిధంగా ఇక్కడ గ్రేట్ టు కార్యదర్శిలుగా పని చేస్తున్న తోట చందర్‌రావు, బియాబానిలు పదవి విరమణ చేయగా వారి స్థానంలో అంజన్‌రావు, రాములు బదిలీపై వచ్చారు. అదేవిధంగా 2024 సంవత్సరంలో కూడా మార్కెట్ నూతన కమిటీ నియామకం కాకపోవడంతో జేడీఎం మల్లేశం పర్సన్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టారు. గత అక్టోబర్ నెలలో జరిగిన బదిలీలలో భాగంగా వరంగల్ జేడీఎ, డీడియంగా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లేశం, అజ్మీరరాజునాయక్ హైదరాబాదుకు బదిలీ కాగా వారి స్థానంలో నూతన జేడీఎంగా ఉప్పుల శ్రీనివాస్ డిడిఎంగా పద్మావతి బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిగా పని చేస్తున్న ప్రసాద్‌రావు హైదరాబాదుకు బదిలీ కాగా ఆయన స్థానంలో సురేఖ బాధ్యతలు చేపట్టారు. లక్ష్మీపురం పండ్ల మార్కెట్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. గతంలో మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శిగా పని చేసిన బివి రాహుల్ మోడల్ కూరగాయల మార్కెట్‌లో షాపుల కేటాయింపులో అవినీతికి పాల్పడ్డారని ఆరోపణ రావడంతో ఉన్నత అధికారులు ఆయనపై విచారణ జరుపుతున్నారు. ఏడాది అక్టోబర్ మాసంలో పత్తి ధరలు భారీగా తగ్గడంతో రైతులు మార్కెట్ ప్రధాన కార్యాలయం వద్ద ఆందోళనలు నిర్వహించారు. గత సీజన్‌తో పోలిస్తే ఈ ఏడాది మిర్చి ధరలు భారీగా పడిపోయాయి.

కొత్త ఉపాధ్యాయులకి ప్రాన్ నెంబర్లు కేటాయించాలి

సకాలంలో జీతాలు చెల్లించాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్

నవతెలంగాణ-కాశిబుగ్గ

డీఎస్సీ-2024లో భాగంగా వరంగల్ ఖిలా వరంగల్ మండలాల పరిధిలో నియమితులైన ఉపాధ్యాయులకు 45రోజులు దాటినా కూడా ప్రాన్ నెంబర్లు కేటాయించబడలేదని, వెంటనే వారికి జీతాలు చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం యూటీఎఫ్ జిల్లా కమిటీ పక్షాన వరంగల్ జిల్లా ఖజానా శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్, ఖిల్లా వరంగల్ మండలాల్లోని డిడివోల రిజిస్ట్రేషన్లు నెంబర్లు సత్వరమే ఆక్టివేట్ చేసి, ప్రాన్ నెంబర్లు జనరేట్ చేసి ఇవ్వాలని కోరారు. కొత్త ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజు, శ్రీకాంత్, జయంతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ అల్లంనేని పూర్ణచందర్‌రావు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాలను సోమవారం ఏర్పాటు చేయించారు. పాఠశాలలో ఆకతాయిలతో విద్యార్థుల ఇబ్బందులు పడుతున్న తీరును గమనించి స్పందిస్తూ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించినట్లు అల్లంనేని మోహన్‌రావు తెలిపారు. దీంతో పాటు విద్యార్థులకు ఆట వస్తువులు, ఎన్సీసి విద్యార్థులకు కావాల్సిన పరికరాలు అందించేందుకు ఒక లక్ష రూపాయలు విరాళంగా అందించారు. 8సీసీ కెమెరాలు,ఎన్సిసి కేడిడేట్లకు కావలసిన పరికరాలు, ఆట వస్తువులను కొనుగోలు చేసి అందించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సీసీ కెమెరాల ఏర్పాటును అల్లంనేని మోహన్‌రావు చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యార్థులకు దుస్తులను ఆటవస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ దుబాసి బాయమ్మ, ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్, ఉపాధ్యాయులు రమణారావు, గ్రామస్తులు బొజ్జ సురేందర్, యాంసాని శ్రీధర్, పాఠశాల ఎన్సిసి కమాండర్, మనుజేందర్‌రెడ్డి, బరిగల దేవయ్య, మదన్మోహన్, కుమారస్వామి, అశోక్, పీఈటి కుమారస్వామి, కళ్యాణి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధితో పేదలకు మెరుగైన వైద్యం

పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నర్సంపేట

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందజేస్తుందని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. సోమవారం పట్టణంలోని 13వ వార్డుకు చెందిన కాసుల లక్ష్మణాచారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.60 వేల చెక్కులను, ఇటీవల మృతి చెందిన 19వ వార్డుకు చెందిన కొలువుల రాంబాబు కుటుంబ సభ్యులు తల్లి కొలువుల ఉదియ, భార్య కొలువుల సుమలతకు రూ.30వేలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం ఖర్చులు భరించలేని పేద, సామాన్య కుటుంబాలకు



సీఎం సహాయ నిధి కింద ఎల్‌వోసీ లేదా వైద్యం తీసుకున్న తదుపరి సహాయ నిధిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో అందజేసి ఆదుకుంటామన్నారు. ఆపదలో ఉన్న వారికి అపన్న హస్తంగా నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం పట్టణంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పట్టణంలో మౌళిక సౌకర్యాలను కల్పనకు సీసీ రోడ్లు, డ్రైయినేజీ పనులు వేగవంతగా సాగుతున్నాయని చెప్పారు. ప్రజలు ఈ పనులకు సహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, పట్టణ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, కొల్లూరి రాజు, వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్, పైండ్ల పవన్, వజనపెల్లి లక్ష్మయ్య, శ్రీరామోజు రమేష్, కాసుల రాజు, రంగోజు వెంకటేశ్వర్లు, తుముగంటి వీరాచారి, కొలువుల స్వామి, అందె రంజిత్, కాట రాహుల్, కొలువుల రాజు, మండ హరీష్, దిడ్డి రంజిత్, దిడ్డి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో పింఛన్ కోసం వృద్ధుల పాట్లు

ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరీక్షణ

నవతెలంగాణ-నెక్కొండ

వృద్ధులకు, వికలాంగులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆసరా పింఛన్ కోసం నెక్కొండ పోస్టాఫీసులో పింఛన్‌దారులు పడరాని పాట్లు పడుతున్నారు. పోస్టాఫీసుకు ఆసరా పెన్షన్ తీసుకునేందుకు లబ్ధిదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు గంటల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి. పెన్షన్ పంపిణీ చేస్తారో, ఏ సమయంలో పంపిణీ చేస్తారో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొందని వృద్ధులు, వికలాంగులు, వితంతు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం రోజు ఉదయం, మధ్యాహ్నం ఫించన్ కోసం వచ్చి వెనుదిరిగి వెళ్లామని, సోమవారం ఉదయమే పోస్టాఫీసుకు చేరినప్పటికి మధ్యాహ్నం పన్నెండు గంటల నుంచి పెన్షన్ పంపిణీ ప్రారంభమవుతుందని, ఉదయం నుంచి వేచి చూస్తున్నామని,



మధ్యాహ్నం పన్నెండు గంటల నుంచి మాత్రమే పెన్షన్ పంపిణీ చేస్తామని చెబుతున్నారన్నారు. మధ్యాహ్నం పన్నెండు గంటల నుంచి పంపిణీ ప్రారంభించినా మిషన్ సతాయింపు పేరిట పలుసార్లు వెనక్కి వెళ్లాల్సి వస్తోందని, నెల నెల పెన్షన్ తీసుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నామంటున్నారు లబ్ధిదారులు. పెన్షన్లు తీసుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. పెన్షన్ పంపిణీ చేసే ఉద్యోగి నల్లబెల్లిలో పెన్షన్లను పంపిణీ చేసి నెక్కొండకు వస్తారని, దీంతో మధ్యాహ్నం పన్నెండు గంటల నుంచి మాత్రమే పెన్షన్లను పంపిణీ చేస్తామంటున్నారు. నెక్కొండ పోస్టాఫీసులో నెలకొన్న గందరగోళంపై సబ్‌పోస్టుమాస్టర్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా నిర్లక్ష్యంగా సమాధానిమిస్తూ మధ్యాహ్నం పన్నెండు గంటల నుంచి మాత్రమే పెన్షన్ పంపిణీ చేసేందుకు వీలవుతుందంటూ జవాబిస్తున్నారు. పెన్షన్‌దారులకు రూ.2016,రూ. 4016లు చెల్లించాల్సి ఉండగా పైన అందించే రూ.16చిల్లర లేవంటూ పోస్టాఫీసు సిబ్బందే తీసుకుంటున్నారని లబ్ధిదారులు చెబుతున్నారు. నిర్దేశితవేళ్లలో పెన్షన్ పంపిణీ చేస్తామని, పోస్టాఫీసు నిర్దేశిత వేళల్లో పెన్షన్ పంపిణీ కొనసాగేలా చర్యలుంటాయని, ఉదయం తొమ్మిది గంటలనుంచి పెన్షన్ పంపిణీ జరిగేలా, రూ.16 కోతలు లేకుండా లబ్ధిదారులకు పూర్తి సొమ్ము అందేలా చర్యలుంటాయని వరంగల్ సబ్డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సైద చెప్పారు.

ఎస్సై శ్రీకాంత్‌కు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల ఎస్సై పోగుల శ్రీకాంత్‌కు సోమవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, స్థానికులు ఘనంగా వీడ్కోలు పలికారు. 14, 3వ డివిజన్ కు చెందిన వివిధ పార్టీల నాయ కులు సోమవారం ఏనుమాముల పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్ కు పూల బొకే అందించి శాలువతో ఘ నంగా సత్కరించి వీడ్కోలు పలి కారు.ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ గతంలో ఇంతేజర్‌గంజ్ ఎస్ఐగా అనంతరం నూతనంగా ఏర్పడిన ఏనుమాముల పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా పోగుల శ్రీకాంత్ ఎలాంటి వివా దాలకు తావివ్వకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ తన సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయ కులు కేతిరి రాజశేఖర్, నేరెళ్ల రాజు, పసులాది మల్లయ్య, మచ్చర్ల స్టాలిన్, పున్నం ప్రభాకర్, అంబాల సత్యం, కేతిరి సమ్మక్క, తాళ్లపల్లి రహేళ, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
మంగళవారం | డిసెంబర్ 31, 2024 | www.navatelangana.com

కేఎంసీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-సుబేదారి

గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కాకతీయ మెడికల్ కాలేజీ హాస్టల్ వర్కర్లు, సెక్యూరిటీగార్డ్స్, సానిటేషన్ కార్మికులకు వేతనాలు తక్షణమే అందించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 6 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించాలని ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ గత 22 ఏళ్లుగా కాకతీయ మెడికల్ కాలేజీలో సెక్యూరిటీ శానిటేషన్ హాస్టల్లో 80 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరందరికీ గతంలో విద్యార్థుల నుండి వసూలు చేసిన డబ్బులు నుండి జీతాలు ఇచ్చేవారని ఆయన పేర్కొన్నారు. మార్చి 2024 నుండి ప్రభుత్వ బడ్జెట్ నుండి జీతాలు వస్తాయని చెప్పి నాలుగు నెలలు సాయి సెక్యూరిటీ సర్వీస్ ద్వారా జీతాలు ఇచ్చారని ఆ తర్వాత నుండి నేటివరకు 6 నెలలుగా జీతాలు రాకపోవడంతో కార్మికుల కుటుంబాలు పూటగడవక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అప్పులు తీసుకువచ్చి కుటుంబాలను, ఇంటి అద్దె చెల్లిస్తూ నానా అవస్థలు పడుతున్నారు. కాబట్టి తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని పెండింగ్‌లో ఉన్న జీతాలను ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కళాశాల సెక్యూరిటీ సానిటేషన్ వర్కర్లు అల్లం రమేష్, ప్రశాంత్, శశిధర్, కిషన్, జి రమేష్ ,కిషోర్, పరమేష్, రత్నాకర్, వంశీ, రాజకుమారి, కవిత, రాణి, కోమల, నజియాలు పాల్గొన్నారు.

నేరాల అదుపులో కీలకపాత్ర పోషించాలి

- షీ టీమ్ ఇన్‌స్పెక్టర్ కే.సుజాత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ ఇన్‌స్పెక్టర్ కే.సుజాత అన్నారు. శ్రీ శివాని కాలేజీ ఆఫ్ ఫార్మసీలో దాదాపు 350 మంది విద్యార్థులకు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగివుండాలని, విద్యార్థులు ఈవ్‌టీజింగ్ టీ-సేఫ్‌అప్ మహిళలు ఎవరైనా తెలియని ప్రదేశాలకు ప్రయాణించాల్సినప్పుడు ఈ అప్ ఉపయోగాలు గురించి, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలును ఇతరులతో గుర్తుతెలియని వ్యక్తులతో పంచుకోవడంలో జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని, గుర్తు తెలియని నెంబర్‌ల నుండి మహిళలకు ఇబ్బందులుకు గురైనప్పుడు, అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం అందించాలన్నారు. మా షీటీమ్ మొబైల్ నంబర్స్ సిపివాట్సాప్ నంబర్ 8712685257, సీఐ 8712685142, ఎస్ఐ 8712685270 వాట్సప్ నెంబర్ లకు ఫిర్యాదు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ శివాని కాలేజీ ఆఫ్‌ఫార్మసీ ప్రిన్సిపాల్ జి.శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ కే.సుధీర్‌కుమార్, సయ్యద్ ముజామిల్ అఫ్రోజ్, కే.రాజమనోహర్, మణికంఠ షీటీమ్ ఎస్ఐ విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ బి.భాస్కర్, కానిస్టేబుల్ కే.వంశీకృష్ణ, ఉమెన్ కానిస్టేబుల్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయిస్తేనే విజయం

- సైక్రియాట్రిస్ట్ డాక్టర్ కె. ప్రహసిత్

నవతెలంగాణ-శాయంపేట



విద్యార్థులు పరీక్ష సమయంలో ఒత్తిడికి గురవుతా రని, ఒత్తిడిని జయిస్తేనే విజయం సాధ్యమని ప్రముఖ సైక్రియాట్రిస్ట్ డాక్టర్ కే. ప్రహసిత్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కందగట్ల కోటేష్ అధ్యక్షతన పరీక్షలు ఒత్తిడి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా డాక్టర్ ప్రహసిత్ పాల్గొని మాట్లాడారు. పరీక్షల ముందు, పరీక్షల సమయంలో, పరీక్ష తర్వాత వచ్చే ఒత్తిడికి కారణాలు, నివారణ మార్గాలను తెలియజేశారు. ప్రతి విషయంపై పూర్తి అవగాహన పెంచుకొని ప్రణాళికలు తయారు చేసుకొని పాటించాలని అవగాహన కల్పించారు. ఎవరైనా ఒత్తిడికి గురైనట్లు అనిపిస్తే 14416 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు మల్లేశం, సీతారాంనాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-ఐనవోలు



ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం నందు 2025 జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం క్యూలైన్స్, బందోబస్తు సంబంధించిన జాతర ఏర్పాట్లను దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు, ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, పర్వతగిరి సీఐ రాజగోపాల్ గౌడ్, ఐనవోలు ఎస్ఐ శ్రీనివాస్‌లు పరిశీలించారు.

ఎస్ఐని సన్మానించిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎస్సైగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసిలు బగ్గీ రవి, గజ్జి అయిలయ్య, దుబాసి కృష్ణమూర్తి, పసుల ప్రవీణ్, బగ్గి పైడి పాల్గొన్నారు.

సీఎంకప్ రాష్ట్ర స్థాయికి ఎంపికైన బిట్స్ విద్యార్థులు

నవతెలంగాణ-పరకాల టౌన్



పరకాల బిట్స్ పాఠశాల నుండి సీఎంకప్-2024 రెజ్లింగ్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు బొనగాని నాగశ్రీ, ఇ.జిత్య ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం యుగేంధర్ అభినందించారు. పాఠశాల నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. రెజ్లింగ్ ఆటలో రాష్ట్ర స్థాయిలో కూడా తమ ప్రతిభను కనబరిచి విజయపతాకం ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమిషనరేట్‌లో ఇద్దరు ఎస్ఐలు బదిలీ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఎస్ఐలను సీపీ అంబర్ కిషోర్‌ఝా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయినవారిలో ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తున్న యు. నర్సింహరావును సీసీఆర్‌బీకి, ఐటీకోర్ ఎస్ఐగా పనిచేస్తున్న పి.రాజ్ కుమార్‌ను మడికొండ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు.

ఘనంగా అయ్యప్ప పూజ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి 26వ మాల ధారణ సందర్భంగా సోమవారం అయ్యప్ప పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు వినుకొండ రాజ్‌కుమార్, కొప్పుల శ్రీధర్‌రెడ్డి, బాసాని బాలకృష్ణ, మల్లికార్జున్, రవి కమల్, రాజు, బాబురావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- హనుమకొండ కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రెవెన్యూ, తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు అర్జీలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల నుండి వివిధ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 140 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వైవీ.గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, డీఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎగుమతిదారుల సమస్యల పరిష్కారానికి కృషి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి



జిల్లా ఎగుమతిదారుల సమస్యలను తెలియజేయాలని, జిల్లా నుంచి ఎగుమతి చేసే ఉత్పత్తులను ఎక్కువ చేయటానికి అన్ని వసతులు కల్పిస్తామని హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఎగుమతి చేసే ఉత్పత్తుల పరిమాణాన్ని అయా ఎగుమతులు అసోసియేషన్ ద్వారా సేకరించి తెలియజేయాలని, సంబంధిత ఉప సంఘాలలో చర్చించి నివేదిక సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా జిల్లా నుంచి బియ్యం, గ్రానైట్, మిరపకాయలు, టెక్స్‌టైల్ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయన్నారు. ఎగుమతి చేయుటకు ఇంకనూ వీలున్న ఉత్పత్తుల వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు. ప్రత్తి, మిర్చి, ధాన్యం పండించే రైతులకు అవగాహన కల్పించి నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేయుటకు ప్రోత్సహించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, హైదరాబాద్ నుంచి వర్చువల్ గా ఉపసంచాలకులు డిజిఎఫ్ టి శైలజ, ఎల్‌డిఎం శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రధర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అమిత్‌షాను పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలి

- డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద హనుమకొండ జిల్లా వామపక్ష పార్టీల నిరసన



నవతెలంగాణ-నయీంనగర్

భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా అవమానపరచిన కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ అంబేడ్కర్ విగ్రహంవద్ద వామపక్షపార్టీల హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం బొట్ల చక్రపాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, ఎంసీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నీలం రవిలు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్‌షా అహంకారపూరిత, అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వారు ఖండించారు. 75ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.

దేశానికి మనువాద ,మతోన్మాద భావజాలం ప్రమాదకరంగా మారిందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ భజరంగ్ దళ్ చెప్పుచేతుల్లో మనుధర్మ శాస్త్రాన్ని దేశ ప్రజల మీద రుద్దడం కోసం బీజేపీ ప్రయత్నం చేస్తుందని దీన్ని తీవ్రంగా భారత ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మైనార్టీలను లక్ష్యంగాచేసుకొని దాడులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఏం పట్టనట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో దళిత, గిరిజన, మహిళలపై దుర్మార్గమైన దాడులు, అవమానాలు జరుగుతున్నా ఏమాత్రం మాట్లాడని ప్రధాని మోడీ,అమిత్ షాను వెనుకేసుకు రావడం దుర్మార్గమన్నారు. ఈ పెత్తందారి పోకడలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా లభించిన కేంద్రహోంశాఖ మంత్రిపదవి నుంచి అమిత్‌షా తప్పుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య, రాగుల రమేష్, కర్రు రాజిరెడ్డి, గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, డి.తిరుపతి, కాడబోయిన లింగయ్య, మంద శంకర్, డి.భాను నాయక్, ఎంఎస్.రావు, ఓరుగంటి సాంబయ్య, మంద సంపత్, రమ, వల్లెపు రాజు, నోముల కిషోర్, కె.కుమారస్వామి, జంపాల రమేష్, మందమల్లేశం, కారు ఉపేందర్,రాధిక, శ్వేతా, కడారి సుదర్శన్, రమేష్, చారి,మంద భద్రయ్య, ఉమాకార్‌లు పాల్గొన్నారు.

శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి

- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సంతోషాల నడుమ శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ సీపీ సోమవారం ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతోపాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలన్నారు.

ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని వేడుకలు నిర్వహించే ప్రాంతంలో ఎలాంటి అశ్లీలనృత్యాలకు అనుమతి లేదని, కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్‌అండ్‌డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలుశిక్ష విధించబడుతుందని. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తప్పవని వరంగల్ సీపీ హెచ్చరించారు.

ఆంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినా వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

క్రీడాకారుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి
- ఓ సిటీలో సీఎంకప్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల సందర్శన



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

యువత, విద్యార్థుల్లో దాగిఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా ప్రభుత్వం క్రీడాపోటీలను నిర్వహిస్తుందని తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. వరంగల్ ఓసిటీలో నిర్వహిస్తున్న సీఎంకప్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల సందర్భంగా క్రీడామైదానాన్ని సందర్శించి క్రీడాకారులను పరిచయడం చేసుకుని అభినందించారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ జట్టు గెలుపే ధ్యేయంగా ప్రతీ క్రీడాకారుడు అత్యుత్తమ పోరాట పటిమను కనబరుస్తూ ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతీ క్రీడాకారుడు ప్రణాళిక ప్రకారం ఇతర క్రీడాకారులతో సమన్వయంతో ముందుకు సాగినపుడే గెలుపుతీరాలకు చేరుకుంటారన్నారు. వరంగల్ జిల్లా డివైఎస్ఓ సత్యవాణి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో 33 జిల్లాల పురుషులు, మహిళల జట్లు పాల్గొంటున్నాయన్నారు. అదేవిధంగా మంత్రి కొండా సురేఖ 33 జిల్లాల బాల బాలికల క్రీడలకు అవసరమయ్యే సదుపాయాలను కల్పించినందుకుగాను మంత్రికి తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ కృష్ణమూర్తి, గీసుగొండ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం పట్టాభి, వరంగల్ జిల్లా ఖోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యామ్ ప్రసాద్ , వరంగల్ జిల్లా డి వై ఎస్ఓ ఖోఖో కోచ్ అనిల్, ఫిజికల్ డైరెక్టర్లు పీఇటీలు తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు

నవతెలంగాణ-సుబేదారి



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం స్టాల్ ను ఏర్పాటు చేశారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు తయారు చేసిన కాటన్ దుస్తులు, పచ్చళ్లు, కాటన్‌బ్యాగులు విక్రయించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్‌ను డీఆర్వో వైవీ.గణేష్, జెడ్పీ సీఈవో విద్యాలత, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మహిళాసంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి సాధించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు రజిత, రాణి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ప్రజలతో సన్నిహితంగా మెలగాలి

ఖాజీపేట ఏసీపీ పుప్పాల తిరుమల్

నవతెలంగాణ-హసన్‌పర్తి

పోలీసులు ప్రజలతో సన్నిహితంగా మెలగాలని కాజీపేట్ ఏసీపీ పుప్పాల తిరుమల్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం హసన్పర్తి పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ తనిఖీ చేశారు.సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసీపీకి పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు.స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని,ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలన్నారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ వి.చేరాలు, ఎస్సైలు రవి, సిద్దయ్యతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

రామనుజన్ గణిత ఒలింపియాడ్‌లో 'రామన్' విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-నయీంనగర్

రామానుజన్ గణిత ఒలింపియాడ్, విజయవాడ ప్రతీ సంవత్సరం, గణితశాస్త్ర మేధావి శ్రీరామానుజన్ జ్ఞాపకార్థం రెండుతెలుగు రాష్ట్రాల్లో నవంబర్ నెలలో ప్రతిభాన్వేషణ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న సుబేదారిలోని రామన్ పాఠశాల విద్యార్థులు ఎం.విభాస్‌కశ్యప్, 3వ తరగతి ప్రథమ, డి.యుక్తశ్రీ 9వతరగతి ద్వితీయ స్థానాన్ని హన్మకొండ జిల్లాలో పొందారు. అనంతరం జరిగిన సమావేశంలో వరంగల్ జిల్లా వడుప్సా అధ్యక్షులు శ్రీ మాదాలా సతీష్ మాట్లాడుతూ పాఠశాలలో కింది తరగతుల నుండే గణితంపై అభిరుచిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రామన్ పాఠశాల అందుకు అనుగుణంగా విద్యాభ్యాసాన్ని పిల్లలకుఅందించడానికి కృషి చేస్తున్నదని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పాఠశాల కరస్పాండెంటు రాజేష్‌కుమార్, పాఠశాల డైరెక్టర్ పురుషోత్తం, మడికొండ ప్రిన్సిపాల్ స్రవంతి, హన్మకొండ పాఠశాల ప్రిన్సిపాల్ రజిత పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ సోమవారం పీఆర్టీయూ టీఎస్ ధర్మసాగర్ మండలశాఖ తెలంగాణ సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం హనుమకొండ,వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి వారి సమ్మెకు సంఘీభావం తెలిపి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగుల ఉద్యోగ భద్రతతో కూడిన పేస్కేల్,ప్రతి ఉద్యోగికి పది లక్షల జీవిత భీమా,ఆరోగ్య భీమాతోపాటు రీ ఎంగేజ్ విధానాన్ని తొలగించడం వంటి వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేరుస్తాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు వారిచ్చిన హామీ మేరకు వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జాన్‌సింగ్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు జి.శ్రీనివాసరెడ్డి, మాధవి, ఎస్.కుమారస్వామి,బి సమ్మిరెడ్డి ,ఏ చంద్రకళ, పి.శ్రీనివాస్, కె.నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి - ఇద్దరి అరెస్ట్

నవతెలంగాణ-శాయంపేట

పేకాట శిబిరంపై దాడి చేసి ఇద్దరిని అరెస్ట్ చేసి రూ.8,100లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం మండలంలోని మాందారిపేట గ్రామశివారులో సోమవారం పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు పేకాటశిబిరంపై దాడిచేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, మరోఇద్దరు వ్యక్తులు పారిపోయినట్లు తెలిపారు. పేక ముక్కలు, రూ.8,100లు నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. మాందారిపేట గ్రామానికి చెందిన చెక్క రవికుమార్, ముక్కెర రంజిత్ పట్టుబడుగా వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మరో ఇద్దరు వ్యక్తులు కుక్కల సుధాకర్, కొలగాని విష్ణు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

10వ సారి రక్తదానం చేసిన ఈవీ.సాత్విక

నవతెలంగాణ-సుబేదారి



యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్ ఈవీ.సాత్విక 10వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. సోమవారం తలసేమియా పిల్లలకోసం తన పుట్టినరోజు పురస్కరించుకొని హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో 10వసారి రక్తదానం చేసి అక్కడే కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్యని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రజల్లో రక్తదానంపై అవగాహన పెంచుతూ యువత రక్తదానసేవలో భాగస్వాములయ్యేలా ప్రోత్సహిస్తున్న సాత్విక అభినందనీయురాలన్నారు.

ఈ సందర్భంగా సాత్విక మాట్లాడుతూ తన తండ్రి ఈవీ.శ్రీనివాస్ రావు ప్రేరణతోనే నేను కూడా రక్తదానం, సామాజిక సేవ చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, ట్రెజరర్ బి. పాపిరెడ్డి, పుల్లూరు వేణుగోపాల్, రెడ్‌క్రాస్ శాశ్వత సభ్యులు ఎండి.నేహాల్ ,రజనీకాంత్, రవీందర్, రాజు, శివలు సాత్వికకు శుభాకాంక్షలు తెలిపారు.

ఓరుగల్లు చరిత్రను చాటిచెప్పిన పద్య నాటకం

నవతెలంగాణ-హసన్‌పర్తి



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, సంగీత నాటక అకాడమీ, చలనచిత్ర అభివద్ధి సంస్థ వారి సౌజన్యంతో పందిళ్ళ శేఖర్ బాబు స్మారక నాటకోత్సవాలు సోమవారం ముగిశాయి. నాలుగు రోజుల కార్యక్రమంలో భాగంగా చివరిరోజు హనుమకొండ బీమారం వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో సభాధ్యక్షులు వనం లక్ష్మీకాంతరావు, ముఖ్యఅతిథి తడకమ్మల రాంచందర్‌రావు, మోత్కూరు మనోహర రావు, సాదు శ్యాంప్రసాద్, నిభానిపొడిసుబ్బారాజు, ఆకుల రాజమౌళి, అటికం రవీందర్ (రాజు) 55వ డివిజన్ నాయకులు, రాయి కంటి సురేష్ , ఏనుగు శివాజీ నాయుడు, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

తదనంతరం డాక్టర్ ఓడపల్లి చక్రపాణి, బండారి సుభాష్ యోగా గురువుకు సంస్థ కార్యవర్గంవారు సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యానకర్తగా కాజీపేట తిరుమలయ్య వ్యవహరించారు. నాల్గవ రోజు నాటకం కాకతీయ నాటక కళాపరిషత్ అధ్యక్షుడు రాజారపు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో తడకమళ్ళ రాంచందర్ రావు రచనలో దేవరాజు రవీందర్ రావు దర్శకత్వం చేసిన మహారాణి రుద్రమదేవి చారిత్రాత్మక పద్యనాటకం ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు ఆకుల సదానందం,గూడూరు బాలాజీ,నాటక కళాకారులు సురభిహారిక, మాడిశెట్టి రమేష్,సీత వెంకటేశ్వర్లు, వనపర్తి ప్రసాద్, మాలి విజయరాజ్,జూలూరి నాగరాజు, చెన్నబోయిన రామదాసు, అక్కనపల్లి రవీందర్, ముంద్రాతి రవీందర్, శివ సాయి కళామండలి ఏలుకుర్తి హవేలీ కళాకారులు, స్థానిక నాయకులు, కవులు, కళాకారులు, కళాభిమానులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు.

అంటరానితనాన్ని పారదోలేందుకే సివిల్ రైట్స్

- తాహసిల్దార్ సత్యనారాయణ స్వామి



నవతెలంగాణ-గణపురం

గ్రామాల్లో అంటరానితనాన్ని పారదోలేందుకే సివిల్ రైట్స్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తాహసీల్దార్ సత్యనారాయణ స్వామి తెలిపారు. సోమవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో ఇప్పటికీ అంటరానితనం మూఢనమ్మకాలు. బాల్య వివాహాలు తదితర సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. వాటిని నిర్మూలించేందుకు ప్రతి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. ఈ వేడుకల్లో ప్రజలకు అవగాహన కల్పించి అంటరానితనం. మూఢనమ్మకాలు బాల్య వివాహాలు, తదితర అంశాలను కట్టడి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో ఎస్ఐ బాలునాయక్, ఎంపీడీవో ఎల్ భాస్కర్, రహీముద్దీన్ పాషా, పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన దినోత్సవం పోస్టర్స్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ములుగు (వెంకటాపూర్)



జనవరి 3న సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా పరకాలలో జరిగే జ్ఞాన దినోత్సవం పోస్టర్స్‌ను సోమవారం వెంకటాపూర్ ఎస్సై సతీష్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర కో-కన్వీనర్ బొట్ల ప్రశాంత్ స్వేరో మాట్లాడుతూ అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న ఈ దేశ ప్రజలకు చదువు అనే అక్షరాన్ని పరిచయం చేసి జ్ఞానజ్యోతులు వెలిగించిన చదువుతల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. వారి ఆశయాల కోసం నిరంతరం పనిచేస్తూ జ్ఞాన సమాజాన్ని నిర్మించే దిశగా పనిచేస్తున్న స్వేరోస్ నిర్వహించే సావిత్రి భాయి పూలే జయంతి సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల నాయకులు శ్రీధర్, వంశీ, ఆదిత్య, సమేలు, ఎస్సిసి రాష్ట్ర నాయకులు వంశీ ఐకాన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతగా జరుపుకోవాలి

- ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చర్యలు
- భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని జయశంకర్ భూపాల పల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు. సోమవారం ఆ యన విలేకరులతో మాట్లాడుతూ.. డిసెంబర్ 31 వే డుకలను నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్ద లు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకో వా లని సూచించారు. పోలీసు సూచనలు పాటించా లని ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీస్‌శాఖ తరుపున భద్రత ఏ ర్పాట్లు చేశామన్నారు. జిల్లా ప్రజలకు ముందస్తుగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పటిష్ట బం దోబస్త్, పెట్రోలింగ్ చేపడుతున్నామన్నారు. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంకెన్‌డ్రైవ్ తనీఖీలు నిర్వ హిస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే చర్యలు తీసుకుం టామన్నారు. రాత్రి 12:30 గంటల వరకు వేడుకలు పూర్తి కావాలన్నారు. తర్వాత కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడు కలలో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదా ర్థాలు విక్రయించినా, వినియోగించిన కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకుల సం దర్భంగా నిర్వాహకులు తప్పని సరిగా పోలీసు అధికా రుల నుండి ముందస్తూ అనుమతులు తీసు కోవాల న్నారు. న్యూ ఇయర్ ఆఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్ళుఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నం దున, ఆన్లైన్ లో, అపరిచితులతో వ్యక్తిగత సమాచా రం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నబర్స్ ఇవ్వ వద్దని సూచిం చారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీస్ అధికా రులకు, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసుల సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. న్యూ ఇయ ర్ వేడుకలను ప్రజలు సంతోషంగా జరు పుకోవాలని కోరారు. డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్‌లు వినియో గిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు.

31 రాత్రి విస్తృతంగా తనిఖీలు... నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు

- జిల్లా ఎస్పీ డాక్టర్ పి శబరీష్



నవతెలంగాణ- ములుగు

న్యూ ఇయర్ వేడుకలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పి శబరీష్ సోమ వారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ ఈనెల 31న రాత్రి ములుగు జిల్లాలో అన్ని పోలిస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహి స్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహ నాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవన్నారు. న్యూ ఇయర్ వేడుకలు 12:30 రాత్రి లోపు ముగించు కోవాలని, రోడ్డు పైన కేక్ కటింగ్, న్యూ సెన్స్ చేసిన లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో సౌండ్ బాక్స్, డీజేలను ఉపయోగించొద్దని అన్నారు. మైన ర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహ నాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పై కేసులు నమోదు చేస్తామన్నారు.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్ర కారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. మైనర్లకు మద్యం అమ్మకూడదనీ, మద్యం తాగి వాహనాలు నడపొద్దన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తామన్నారు. పై అంక్షలను ఎవరైన అతి క్రమించినా, ఉల్లంఘించినట్లు పజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని అన్నారు. తద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకర వాతరణంలో నిర్వహిం చుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. సంబంధి త పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు. జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో ప్రజలు అందచేసిన ఫిర్యాదులు పరిష్కారానికి జిల్లా అధి కారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజా వాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి తక్షణ పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల నుండి వచ్చిన 25 దర ఖాస్తులను పరిష్కరానికి ఆయా శాఖల అధికా రులకు ఎండార్స్మెంట్ చేసి నట్లు తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్క రించి, అట్టి సమాచారం ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

గత సంవత్సరంతో పోల్చి చూసు కుంటే జిల్లాలో క్రైం రేటు స్వల్పంగా పెరి గిందని, నేరస్తులకు నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో పూర్తిగా సఫలీకృతం అయ్యామని, జిల్లాలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 2024 సంవత్సరంకు సంబంధించిన వార్షిక క్రైం రిపోర్టు పై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పాటు, 2024లో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా, మా వోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. గత సంవత్సరంలో జిల్లా పరిధిలో 3062 కేసులు నమోదవ్వగా, ఈ సంవత్సరం డిసెంబర్ 27 వరకు 3306 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించగలిగా మని, డ్రంకన్ డ్రైవ్‌లను గణనీయంగా తగ్గించామని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చామని వివరిం చారు. భరోసా సెంటర్ల ఏర్పాటు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లపై పాఠశాల, క ళాశాలల, మెడికల్ కళాశాల విద్యా ర్థులకు అవగా హన కల్పిస్తూ, భరోసా నింపామని పేర్కొన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో దొంగతనాలు ని వారణ కోసం సీసీ కెమెరాల ఆవస్యకత వివ రించామని, డ్రగ్స్, గంజాయిపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు, డీఎస్పీ నారాయణనాయక్, డిసీఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

ప్రజలు నిర్భయంగా స్టేషన్‌కు రావాలి

- జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

పోలీసుల సేవలు పొందేందుకు ప్రజలు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌లకు వెళ్లాలని, ఎలాంటి పైరవీలు లేకుండా పౌర సేవలు అందిస్తామని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ తన కార్యాలయంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వెంటనే సంబంధిత స్టేషన్ సీఐ, ఎస్ఐ లకు ఫోన్‌లో మాట్లాడి బాధితుల స మస్యలు పరిష్కరించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేప ట్టాలని ఆదేశించారు.

తాడిచర్ల కళాశాలలో 'హార్ట్ ఫుల్ నెస్'

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా ఇంటర్మీడియట్ విద్యార్థుల మానసిక భయాన్ని తొలగించేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పాటుచేసిన మానసిక వికాస నిపుణుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో మానసిక వికాస నిపుణులైన భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్ రవీందర్ నోడల్ ఆఫీసర్ లక్ష్మణ్ హాజరై అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్షల విషయంలో శారీరకంగా మా నసికంగా ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఉండేందుకు ధ్యానం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయదేవి, ఉపన్యాసకులు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు 'శ్రీ నారాయణ'

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థులు రెజ్లింగ్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు కరస్పాండెంట్ భానుచందర్ తెలిపారు. ఈనెల 16 నుండి 22వ తేదీ వరకు భూపాలపల్లిలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.45 కేజీల పరిధి ఉదయ్ తేజ్, అక్షిత, 47 కేజీల పరిధి ఆర్ రేవంత్, రక్షిత,67 కేజీల పట్టిక ఎండి నూరుద్దీన్, 70 కేజీల పరిధి ఏ సుజిత్, క్రీడాకారులు హన్మకొండ జేఎన్ఎస్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల పోటీలలో ఈ నెల 30వ తారీకు నుండి వచ్చే నెల రెండో తారీకు వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ ఎస్ .రవి, కరస్పాండెంట్ ఎ.భానుచందర్ , ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి పిఇటి దేవేందర్ , కార్తీక్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఆస్పిరేషన్ పారా మీటర్ల నమోదులో జాగ్రత్తలు పాటించాలి

నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పొసమి బసు



నవతెలంగాణ-భూపాలపల్లి/గణపురం

యాస్పిరేషన్ పారా మీటర్ల నమోదులో జాగ్ర త్తలు పాటించాలని నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పొ సమి బసు అన్నారు. సోమవారం స్థానిక ఐడీఓసి కా ర్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యాన, సంక్షేమ, డీఆ ర్డీఏ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించి ప్రభరి అధికారి మాట్లాడారు. నీతి ఆయోగ్ భూపాలపల్లి జిల్లాను యాస్పిరేషన్ జిల్లాగా ప్రకటిం చినట్లు తెలిపారు. అనుకున్న లక్ష్యాలను సాధించడా నికి డేటా ఖచ్చితత్వం అవసరమని, అందుకు సంబం ధిత అధికారులు నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు, వారి విభాగాలకు సంబంధించి జరుగుతున్న కార్యక మాలు, సమస్యలపై ప్రస్తావించారు. నీతి ఆయోగ్ నుండి అందే మార్గదర్శకాలకు అనుగుణంగా ముం దుకు వెళ్లాలని సూచించారు. జిల్లాలో వివిధ రంగా ల్లో అభివృద్ధికి అవసరమైన ప్రాధాన్యతలను గుర్తించి, వాటి అమలుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చాలని తెలిపారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పం టల సాగుపై రైతులకు అవగహన కల్పించాలని సూచించారు. భూ సార పరీక్షలు నిర్వహించి భూమి కి అనుగుణంగా పంటల సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో క్రమం తప్పక బరువు చూస్తూ పిల్లల ఆరోగ్య పరిర క్షణకు చర్యలు చేపట్టాలన్నారు. తీవ్ర, అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి ఆరోగ్య సం రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు ఆరోగ్య పరిరక్షణకు గ్రూప్ డిస్కస్ ను పెట్టాలని సూచించారు. నూతనంగా ఏ ర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు బ్యాం కు రుణాలు అందించాలని తెలిపారు. నూరు శాతం అన్ని గ్రామ పంచాయతీల్లో అంతర్జాల సేవలను అం దుబాటులోకి తేవాలని సూచించారు. 5కిమీ పరిధిలో బ్యాంక్ సేవలు అందుబాటులో ఉండే విధం గా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గణపురం మండలం లోని చెల్పూర్ మిల్లెట్ ప్రా సెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. మిల్లెట్స్ త యారి విధానాన్ని పరిశీలించారు. మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులతో యూనిట్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంత ఖర్చు వస్తుంది, లాభం ఎంత వస్తుందని అడిగి తెలు సుకు న్నారు. మిల్లెట్స్ తో చేసిన ఆహారాన్ని తిని చా లా బావుందని అభినందించి మిల్లెట్స్ పాకెట్స్ కొను గో లు చేశారు. వ్యాపారాభివృద్ధికి చర్యలు తీసుకోవా లని డీఆర్డీఏకు సూచించారు. అనంతరం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రజ లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచిం చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ బాబురావు, జిల్లా వైద్యాధికారి మధు సూదన్, డీఆర్డీఓ నరేష్, డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి చిన్నయ్య, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పశు సంవర్థక శాఖ అధికారి కుమారస్వామి, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ సత్యనారాయణ స్వామి. ఎంపీడీవో భాస్కర్, ఏపీఎం ఇమామ్, సీసీ శకుం తల, పంచాయతీ కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి. వి జేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన



నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె 21వ రోజుకు చేరుకుంది. సోమవారం సమ్మెలో భా గంగా వినూత్నంగా బోనాలు ఎత్తుకొని పోతురాజు నృత్యాలతో నినాదాలతో హోరెత్తిస్తూ ములుగు జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుంచి గట్టమ్మ గుడి వరకు ర్యాలీ చే పట్టి గట్టమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. జేఏ సీ నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించా లని, ఆలస్యమైతే ఆలోపు పేస్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవి ష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి వార్షిక పరీక్షలు ఆసన్నమవుతున్న దృష్ట్యా సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చి వారిని విధుల్లో చేరేలా భరోసా ఇవ్వాలని తెలిపారు. కేజీబీవీల్లో స్పెషల్ ఆఫీ సర్లు, బోధన సిబ్బంది స్థానాలలో, మండల విద్యా వనరుల కేంద్రాలలో ప్రభుత్వ ఉద్యోగులను తీసుకో వాలని నిర్ణయాన్ని రాష్ట్రాధికారులు వెనక్కి తీసుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కో శాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, బిక్షపతి రాథోడ్, విష్ణు, చిరంజీవి, కార్యవర్గ సభ్యులు సుజాత, సమన్వయకర్తలు రాజేశ్వరి, ప్రవీణ్, దేవేందర్, చం దన, మమత, సుబ్బారెడ్డి, రమేష్,తిరుమల, భరత్, చందన, స్పెషల్ ఆఫీసర్ల భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్వి ని, వెంకటలక్ష్మి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి పుష్కరాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ


నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరిగే సర స్వతీ పుష్కరాలకు వచ్చే భక్తుల కు సమగ్ర సమాచారం అందిం చేందుకు మాస్టర్ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదే శించారు. సోమవారం ఐడీఓసీ కార్యాల యంలో సరస్వతీ పుష్కరాల నిర్వహణపై దేవాదాయ, పంచాయతీ రాజ్, సమాచార, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పుష్కరాల సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సమస్యలు నివారించేందుకు అన్ని విభాగాల అధి కారుల సమన్వయం కీలకమని స్పష్టం చేశారు. ఏర్పాట్లు, సమాచారం సులభంగా తెలుసుకోవడానికి వీలుగా మ్యాపింగ్ తయారు చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రత్యేకంగా పారిశుధ్య సిబ్బందిని, ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలని సూచిం చారు. తాగునీరు, మరుగుదొడ్ల గుర్తించడానికి వీలుగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయా లని తెలిపారు. తాగునీటి నిల్వలు, శౌచాలయాలను ఏర్పాటు చేయాలన్నారు. పుష్కర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఆటకం లేకుండా చూడాలని ఆదేశించారు. రవాణా శాఖ ప్రత్యేక బస్సులు నిర్వహించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేపట్టాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వ యంతో పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు పకడ్బందీగా చే యాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, డీపీఆర్ఓ శ్రీనివాస్, విద్యుత్‌శాఖ ఎస్ఈ మల్సూర్ నాయక్, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, దేవాలయ ఈఓ మారుతి, మహదేవపూర్ తహసీల్దార్, ఎంపీడీఓ, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైన్స్ రెస్క్యూస్టేషన్‌లో సోమవారం సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించారు. రామప్ప కాల నీలోని 354 ఖాళీ క్వార్టర్లకు కౌన్సిలింగ్ నిర్వహించగా 188 క్వార్టర్లు ఉద్యోగులు ఎం పిక చేసుకోగా 166 క్వార్టర్లు మిగిలిపోయాయని కమిటీ సభ్యులు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుగా ఎస్ ఓ టు జీఎం కవీంద్ర, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ వెంకటరమణ, డీజీఎం(సివిల్) రవికుమార్, ఏరియా పర్సనల్ మేనే జర్ కావూరి మారుతి, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, ఐఎన్టీయూసీ నాయకులు మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను తక్షణమే బర్తరఫ్ చేయాలి

- వామపక్షాల నాయకుల డిమాండ్

నవతెలంగాణ - ములుగు



భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై అఖిల భారత వామపక్ష పార్టీల పిలుపు మేరకు ములుగు అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యానర్, నల్ల బ్యాడ్జిలతో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో అంబేద్కర్ పేరుకు బదులు దేవుడిని తలుచు కుంటే పుణ్యం వస్తది స్వర్గానికి పోతారంటూ వ్యంగ్యాస్త్రాలతో మాట్లాడడం సరికాదని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. కొత్త చట్టాలను తీసుకొచ్చి హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు పెట్టుబడి దారులకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం బీజేపీ, అమిత్ షా చేస్తున్నారని అన్నారు. అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీ సుకోవాలని దేశ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజులలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, మండల కార్యదర్శి ఎండీ గఫూర్ పాషా, తొకల రవి,కొర్ర రాజు, ఆలువల ఐలయ్య, రత్నం ప్రవీణ్, రెడ్డి సంపత్, రవీందర్, దేవేందర్, రమేష్, లింగమూర్తి, సీపీఐ నాయకులు ముత్యాల రాజు, ఎంసిపిఐ యు నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడాలని వినూత్న నిరసన

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్‌లో సోమవారం సీపీఐ (ఎం) మండల కమిటీ ఆధ్వర్యం లో చేతులకు బేడీలు వేసుకుని భర తమాత చిత్రపటాన్ని చేబుని భా రత రాజ్యాంగాన్ని కాపాడండి అంటూ వినూత్న నిరసన తెలిపారు. అం బేద్కర్ అవమానపరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మా ట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ను అవమానిస్తూ మాట్లాడిన మం త్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రజా పోరాటాల ద్వారా కేంద్రం చేస్తున్న కుట్ర ప్రజల్లోకి తీసుకువెళతామని అన్నా రు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొదిల చిట్టిబాబు మండల కమిటీ సభ్యులు ముమ్మడి ఉపేంద్ర చారి, అంబాల మురళి, ఎస్ డి అంజద్, సామ చం ద్రారెడ్డి, క్యాతం సూర్యనారాయణ, గుండు రామస్వామి, గుండు లేనిన్, కాప కోటేశ్వరరావు, కడారి నాగరాజు, మంచోజు బ్రహ్మాచారి, గొర్ల శ్రీనివాస్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కారం రజిత, జిల్లా ఉపాధ్యక్షురాలు మంచాల కవిత, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు లేక...

విద్యకు దూరమవుతున్న విద్యార్థులు

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగ్యానం వాసు

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని టిప్పు కలిపాక, ముత్తారం పాఠశాల లో ఉపాధ్యా యులు రాకపోవడంతో గిరిజన విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) బృందం ముత్తారం పాఠశాలను సందర్శించి గ్రామస్తులు విద్యార్థుల తల్లిదం డ్రులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల కోసం ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు గిరిజనుల అభి వృద్ధి కోసం కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్తున్నా.. రెండు పాఠశాలలో సుమారు 50మంది విద్యార్థుల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులను కూడా నియమించ కపోవడం దారుణమన్నారు. ఏస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అధికా రులకు తెలియజేసిన పట్టించుకోలేదన్నారు. వెంటనే ఉపాధ్యాయులను నియ మించకపోతే ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని అన్నారు. పార్టీ మండల కమిటీ సభ్యులు పరిషిక రాంబాబు, ఇరుప శీను గ్రామ స్తులు బాడిస కన్నయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా గొంతుక 'నవతెలంగాణ'

నవతెలంగాణ-వాజేడు

నవతెలంగాణ దినపత్రిక 2025 నూతన క్యాలెండర్‌ను వాజేడు మండల తహసీల్దార్, పరిషత్ కార్యాలయాల ఎదుట విద్యా, వైద్య, ఉపాధి అధికారులు అలాగే కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఉమ్మడిగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక పేద ప్రజల తరపున వినిపించే గొంతుక అన్నారు. పేదల సమస్యలు గుర్తించ డంలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ డిబివి ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, వైద్యాధికారి కొమరం మహేందర్, ఉపాధి హామీ అధికారి సత్యేంద్ర కుమార్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, వైద్య ఉద్యోగులు కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తూ మన్ననలు పొందాలి

ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి చట్ట పరిధిలో సమస్యలు పరి ష్కరిస్తూ వారి మన్ననలు పొందేలా పని చేయడం పోలీసు ప్రధాన లక్ష్యం అని ములుగు డీఎస్పి ఎన్ రవీందర్ అన్నారు. సోమవారం వార్షిక తనిఖీ లో భా గంగా ములుగు డీఎస్పి ఎన్ రవీందర్ పస్రా పోలిస్ స్టేషన్‌ను తనిఖీ చేసి స్టేష న్ రికార్డ్స్‌ను పరిశీలించారు. అనంతరం స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసులను జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. పాత నెరగాళ్లపై నిఘా ఉంచాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైనమెరుగైన సేవలు అందించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చెప్పటాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవరించాలన్నారు. రోడ్డు భద్రత, ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయా లని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచిం చారు. మావోయిస్టుల కార్య కలపాలపై నిఘా ఉంచాలన్నారు. మావోయిస్టు భా వాజాలం దరిచేరకుండా ప్రజలను, యువతను చైతన్య పర్చాలన్నారు. కార్యక్ర మంలో పస్రా సీఐ జి రవీందర్, ఎస్సై ఏ కమలాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్తుకు యువత బానిస కావొద్దు : ఎస్సై

నవతెలంగాణ-గోవిందరావుపేట



యువత మత్తుకు బానిస కావద్దు అని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యం అని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరు కునేది లేదని పస్రా పోలిస్ స్టేషన్ ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. సోమవారం పస్రాలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్‌తో బస్టాండు పరిసర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుమ ుడులను విప్పడానికి గంజాయి డ్రగ్స్‌ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టిం చడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం | డిసెంబర్ 31, 2024 | www.navatelangana.com

మాంజ దారంతో నలుగురికి గాయాలు




నవతెలంగాణ-జనగామ

పతంగులను ఎగురవేసే మాంజా దారం తగిలి నలుగురికి తీవ్రగాయాలైన సంఘటన జనగామ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సోమవారం బచ్చన్నపేటకు చెందిన సనత్‌కుమార్ తన ఫ్రెండ్స్ సాయిరాం సాయికుమార్ లతో కలిసి ద్విచక్ర వాహనంపై రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై వెళుతు న్న క్రమంలో సమీపంలో ఎగురవేస్తున్న పతంగి మాంజా తెగి గొంతుకు చుట్టుకొని తీవ్రగాయాలయ్యాయి. అదే సయమంలో అదే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ద్విచక్ర వా హ నంపై దంపతులు తమ కుమారుడితో వెళుతున్నారు. ఈ క్రమంలో మాంజ చుట్టుకొని తన కొడుకు అయిన దీక్షిత్ కు గొంతుపై తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గాయాలైన వారిని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. సంతోషం కోసం పతంగులు ఎగరేసే క్రమంలో ఇలాంటి ప్రమాదాలు జరగడం పలువురు ఆందోళనకు గురవుతున్నారు.

తొర్రూరు (జె) సబ్‌స్టేషన్‌లో వెలుగులు

టెక్నికల్ చార్జ్ విజయవంతం

విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజ్ చౌహాన్



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని తొర్రూరు జే గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కెవి సబ్ స్టేషన్ లో వెలుగులు ప్రారంభమయ్యాయి. గత ఆరు నెలలుగా సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి కావడంతో సోమవారం విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజ్ చౌహాన్ టెక్నికల్ చార్జ్ ను ప్రారంభించడంతో విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ డిఈ రాంబాబుతో కలిసి రాజ్ చౌహాన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలని లక్ష్యంతో సబ్ స్టేషన్ల నిర్మాణాలను చేపట్టామని తెలిపారు. తొర్రూర్ జె లో సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే సాంకేతిక సమస్యలను గుర్తించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు ముందస్తుగా సబ్ స్టేషన్ లో 5 ఎం వి ఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్ఫార్మర్ ను చార్జ్ చేశామని తెలిపారు. పవర్ ట్రాన్స్ఫార్మర్ సాంకేతికంగా చార్జ్ విజయవంతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. నూతన సబ్ స్టేషన్ లో ఎమ్మార్టి, టిఆర్ఇ విభాగాల టెక్నికల్ సమస్యలను పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. సబ్ స్టేషన్ ఏర్పాటుతో ఓవర్లోడ్ సమస్య తీరుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఈ లు విజయ్ కుమార్, గణేష్, ఏ డి ఈ శ్రీనివాస్, రూరల్, అర్బన్ ఏఈలు బోయిని సత్తయ్య, ఆవిరినేని రణధీర్, సబ్ ఇంజనీర్ రామకృష్ణ, లైన్ ఇన్స్పెక్టర్ కాంతయ్య, లైన్మెన్లు వెంకటేశ్వర్లు, రాజలింగం తోపాటు జేఎల్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

టీఆర్ఆర్ఎస్ అధ్యక్షులు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మూడవ మహాసభ లు విజయవంతం జరిగిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గోపి ,నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ లను మండల టిఆర్ఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏదునూరి వీరయ్య ,నాయకులు చెన్నూరి మల్లేశం, ఏదునూరి నాగరాజు, వీరయ్య ,సోమనర్సయ్య, రాజు , నర్సయ్య, సత్యనారాయణ, పద్మ, శేఖర్, యాదగిరి, దేవరకొండ శంకరయ్య ,భద్రయ్య , అజయ్, మెంతన కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్‌నాగారంలో మేకల చోరీ

నవతెలంగాణ-తరిగొప్పుల

గుర్తు తెలియని వ్యక్తులు పది జీవాలను ఎత్తుకెళ్లారు. ఈ సంఘటను ఆదివారం అర్ధరాత్రి మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో చోటుచేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నీల కనుకయ్య ఎప్పటిలాగే తన మేకలను పాకలో తోలి సమీపాన ఉన్న సబ్స్టేషన్లో నిద్రించారు. సోమవారం తెల్లవారు జామున మేకల పాకలోని మందను పరిశీలించగా అందులో పది మేకలు లేవని గుర్తించాడు. మేకల పాక వద్ద నాలుగు చక్రాల వాహనానికి సంబంధించిన టైర్ల ముద్రలు ఉండడంతో తన మేకలు అపహరణకు గురైనట్లు గ్రహించి పోలీస్‌స్టేషన్లో ఫిర్యా దు చేశాడు. దొంగలు అపహరించిన మేకల విలువ రూ.2 లక్షల ఉంటుం దని బాధితుడు నీల కనుకయ్య తెలిపారు.ఎస్సై గుగులోతు శ్రీదేవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు అన్నదానం చేయడం ఆనందంగా ఉంది

నవతెలంగాణ-పాలకుర్తి

పేదలకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్ అన్నారు. అమావాస్యను పురస్కరించుకొని సోమవారం పాలకుర్తిలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన దాతలు అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజులతో కలిసి మారం శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి నాగమళ్ల సోమేశ్వర్,ఆవిరినేని పోతన రావు,అల్లాడి వాసవి,ఉప్పల సాయి తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎస్ జిల్లా సలహాదారులుగా కృష్ణమూర్తి, రాజయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

జనగామ జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా సలహా సంఘం సభ్యులుగా జఫర్గడ్ మండల కేంద్రానికి చెందిన పాలకుర్తి రాజయ్య అదేవిధంగా తమ్ముడు పెళ్లి జి గ్రామానికి చెందిన చిటిమల్ల కృష్ణమూర్తి జిల్లా సలహా సంఘం సభ్యులుగా నియమించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సంఘంలో సలహా సంఘం సభ్యులు నియమించినందుకు జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా జరుపుకోవాలని వేడుకల పేరుతో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజా జీవనానికి ఆటంకం వాటిల్లకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. డిసెంబర్ 31 రాత్రి 1:00 సమయం దాటి బయటికి వస్తే చర్యలు తప్పవని అన్నారు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రవర్తించాలన్నారు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులను సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

టీడీఎస్ఎస్ జిల్లా అధ్యక్షునిగా సోమరాములు

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ దివ్యాంగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షునిగా మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన పులి సోమరాములును నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి మహబూబ్ అలీ సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమరాములు మాట్లాడుతూ దివ్యాంగుల పేరుతో పెన్షన్ పొందుతున్న బోగస్ దివ్యాంగులను ఏరివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 6, పెన్షన్ను వెంటనే అందించాలని కోరారు. దివ్యాంగులకు గ్రామీణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానన్నారు. జిల్లా అధ్యక్షునిగా నియమించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నవాబు పేట గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్నే శ్రీను, తాళ్లపల్లి నర్సయ్య, లింగాలఘనపురంలో మాజీ సర్పంచ్ గట్టగల్ల యాదగిరి, కుంటి లక్ష్మయ్య, గండి కళ్యాణ్‌లు మరణించగా వారి కుటుంబాన్ని మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి పరామర్శించి రూ.5వేలచొప్పున ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, డైరెక్టర్ లు నీలంమోహన్, బుట్టేడ్డి శ్రీలత రెడ్డి , బూడిద సదానందం , పడిదే రాజశేఖర్ , భీమా రాజు , తీగల సిద్ధు గౌడ్ , బోట్ల భాస్కర్ , కత్తుల ఎల్లయ్య, రాం పేరాజు, గవ్వల మల్లేష్, కారంపూడి చంద్రయ్య , ముత్తినేని ఉపేందర్, జీడికల్ డైరెక్టర్ మంద శ్రీధర్‌రెడ్డి, బొల్లంపల్లి వెంకటేష్, బోయిని జంపన్న, ఏనాగాందుల ఉప్పలయ్య, బూడిద ఉప్పలయ్య, మల్లేష్ ఢిల్లీ, గైని అంజయ్య పి.అనిల్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి : ఎంఈవో వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి అన్నారు. జెడ్పీహెచ్ ఎస్ పొచ్చన్నపే టలో తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం మండల శాఖ అధ్యక్షులు గట్టు రామచంద్రం ఆధ్వర్యంలో సోషల్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా ఎంఈవో హాజరై మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధించడానికి ఈ టాలెంట్‌టెస్ట్‌లు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమానికి బహుమతులను ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ కల్నల్ డాక్టర్ నరేందర్ రెడ్డి అందించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి విగ్నేష్ జెడ్పీహెచ్ఎస్ పడమటి కేశవాపూర్, ద్వితీయ బహుమతి భార్గవి, ఆశ్రిత లు జెడ్పీహెచ్ఎస్ పోచన్నపేట, తృతీయ బహుమతి కృష్ణ తేజ జెడ్పీహెచ్ఎస్ బచ్చన్నపేట, బి.సుప్రియ జెడ్పీహెచ్ఎస్ కొన్నేలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు జనగామ జిల్లా ప్రతినిధి గొట్టె కనకయ్య, బచ్చన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం బి.వెంకట్ రెడ్డి, హెచ్ఎం డివిఎల్ఎస్ మూర్తి , ఉపాధ్యాయులు కనకయ్య, ఝాన్సీ లక్ష్మి ప్రభావతి, అశోక్, బాలరాజులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. సోమవా రం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాల యంలోని కాన్ఫ రెన్స్ హాల్లో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపీ రామ్, వెంకన్నలతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ అర్జీ దారుల సమస్యల గురించి తెలుసు కుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యలపై నేడు 69 దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కా రానికై తహసిల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ అధికారులందరూ మండల ప్రత్యేక అధికారులుగా ఉన్నారని, ఈ మేరకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్లసర్వే 80శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన దరఖాస్తుల సర్వే ప్రక్రియను నిత్యం పర్యవేక్షిస్తూ, సర్వేయర్‌లకు దర ఖాస్తులను లక్ష్యాల వారీగా కేటాయించి, వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిఆర్‌డిఓ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, ఇతర వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపన కోసం పోరాడాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్



నవతెలంగాణ-జనగామ

సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ పిలుపునిచ్చారు. జనగామ మండల కేంద్రంలో ని నెహ్రూ పార్క్ వద్ద ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జనగామ మండల కార్యదర్శి మావిడల రమేష్ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్‌లి మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు. నాటినుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయలన్నారు లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారు అన్నారు విద్యార్థి అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకపోతామని అన్నారు ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలపై సవితి తల్లి ప్రేమను చూపిస్తే సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మురళీకృష్ణ నాయకులు అర్జున్ రాహుల్ అర్మాన్ తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రాల్లో పత్తి గింజలను కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-జనగామ

సీసీఐ కేంద్రాలలో విక్రయించడానికి తెచ్చిన ప్రతి రైతు పత్తిని గింజను కొనుగోలు చేయాలి అని తెలంగాణ పత్తి రైతు సంఘం రాష్ట్ర కో కన్వీనర్ భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో మన్సూర్ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని పత్తి మిల్లుల వద్ద ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాలకు రైతులు పండించిన పత్తి పంటను విక్రయించడానికి తీసుకు వస్తే అనేక కుంటి సాకులు చూపుతూ రైతుల పంటను రిజెక్ట్ చేస్తున్నారన్నారు. దీంతో రైతులు భువనగిరి యాదాద్రి జిల్లా ఆలేరు, సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రాంతాలలోని సిసిఐ కేంద్రాలలో పత్తిని అమ్ముకోవాల్సిన దుస్థితి ఉందన్నారు. సుదూర ప్రాంతాలలో రైతులు పత్తిని అమ్ముకుపోవడం వలన ట్రాన్స్పోర్ట్ చార్జీ అదనంగా రైతాంగం పై భారంగా మారుతుందని అన్నారు. కాబట్టి ప్రతి గింజను సీసీఐ కేంద్రం వద్ద కొనుగోలు చేయాలని, అదేవిధంగా జిన్నింగ్ స్పీడ్ గా జరగడం లేదని కారణంతో అనేకసార్లు మార్కెట్ బంద్ చేయడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.

ఈ విషయమై సీసీఐ అధికారి నర్సిరెడ్డి గారితో అనేకసార్లు సంప్రదించిన పట్టించుకోవడంలేదని చెప్పారు. సీసీఐ కేంద్రాల వద్ద కు రైతులు తెచ్చిన ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమావత్ మీట్యా నాయక్, నాయకులు మంగ బీరయ్య, అజ్మీర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం లోని నేలపోగుల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు గైని బిక్షగౌడ్ సతీమని గైని కోటమ్మ ఇటీవలే అనారోగ్యంతో మతిచెందగా సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రాగాడ సానుభూతి తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనస్పూర్తిగా భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యాన్ని నేలపోగుల మాజీ ఎంపీటీసీ దళితరత్న డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య అందించారు. ఈ కార్యక్రమంలో గైని ప్రవీణ్, జోగురాజు,గుగ్గిళ్ళ కొమరయ్య, ఆకుల సత్తయ్య, మైల సాయిలు, నోములు వీరన్న, గోగు కొమరయ్య, గైని చిన్న అబ్బయ్య, కమ్మరి సత్తయ్య, గోలనకోండ రామచెంద్రం, పన్నీరు అరుణ్, జనగాం నరసింహ, బసిపాక రాజు, ఆకుల అంజయ్య, తూర్పాటి కృష్ణ, బెజ్జం చిన్న బుచ్చయ్య గుగిల్ల ఉపెందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవకు మనసు ప్రధానం : కే.శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-జనగామ

సమాజంలోని అవసరార్థులను ఆదుకోవడానికి మనసు ప్రధానమని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి జనగామ బాలాజీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన లయన్స్ శీలా రీజియన్ మీట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రీజియన్ చైర్మన్ లయన్ కలువల భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అవసరార్తులను ఆదుకోవడంలో మనసున్న మహానుభావులు లయన్స్ అని విశ్వవ్యాప్తంగా వారు అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ప్రత్యేకించి లయన్స్ సంస్థ విశ్వవ్యాప్తంగా చేపట్టిన 8సేవా కార్యక్రమాలలో మధుమేహం ఉండడం చెప్పుకోదగిన విషయమన్నారు. రీజియన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతంలోని లయన్స్ క్లబ్బులు చేస్తున్న సేవా కార్యక్రమాలను వారి ప్రదర్శించిన బ్యానర్ ప్రజెంటేషన్ ద్వారా తిలకించిన శ్రీనివాస్ రెడ్డి క్లబ్బుల సారథులను అభినందించారు. ముఖ్య అతిథిని రీజియన్ సలహాదారు పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, రీజియన్ చైర్మన్ ను పూర్వ రీజియన్ చైర్మన్ సి ఉపేందర్ రెడ్డి సభకు పరిచయం చేసారు. ఈ సందర్భంగా ప్రచురించిన అగ్రగామి ప్రత్యేక సంచిక ను శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ వేడుకలో రీజియన్ మీట్ కార్యదర్శి డా. ఎం. బుచ్చిరెడ్డి, కోశాధికారి విష్ణువర్ధన్ రెడ్డి, కోఆర్డినేటర్ లు వి. ప్రసాద రావు, ఏ. రాఘవ రావు, జిల్లా అదనపు కార్యదర్శులు పబ్బ చంద్రశేఖర్, శ్రీరాం శ్రీనివాస్, కుక్రిముల యాదగిరి, గంగిసెట్టి ప్రమోద్ కుమార్, అల్లాడి ప్రభాకర్, నాగబండి రవీందర్, ఎం. అశోక్, హెరాస్ట్ క్లబ్ ముత్తారం అధ్యక్షుడు బడికే సోమయ్య, కార్యదర్శి కునూరి మధు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన లింగరాజు



నవతెలంగాణ-నర్మెట్ట

యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బోనం క్రాంతి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడిశివ చరణ్ రెడ్డిని సోమవారం కలిసి శాలువాలతో సన్మానం చేసిన జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పరిధుల లింగరాజు గౌడ్, ఈ ఈ సందర్భంగా శివశరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు రానున్న స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్మేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్రనరేష్ గౌడ్, మచ్చుపహడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసు కనకరాజులు పాల్గొన్నారు.

హోంమంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి






నవతెలంగాణ-జనగామ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అవమానపరిచిన హోం శాఖ మంత్రి అమిషాను మంత్రి పదవి నుంచి భర్తరాఫ్ చేయాలి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో అమిత్ షా పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్లో జరిగిన సమావేశాలలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ని అవమానపరిచేలా పదేపదే అంబేద్కర్ అనే బదులు దేవుని పేరును వాడితే పుణ్యమైనా వస్తుందని అంబేద్కర్ ని అవమానపరిచేలా మాట్లాడడం వారి రాజకీయ జీవితానికే అవమానం అన్నారు. అంబేద్కర్ లేకుంటే తను మంత్రి అయ్యే అవకాశం లేదని, తనకంటూ ఒక హెూదా కలిగిందంటే అంబేద్కర్ ఇచ్చిన వరమే అన్నారు. అలాంటి అంబేద్కర్ ని అవమానపరచడం అంటే ప్రజాస్వామ్యాన్ని కించపరచడమేనాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశ ప్రధాని మోడీ ఇప్పటికైనా ఇలాంటి వ్యక్తులను పదవి నుంచి భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా తక్షణం ప్రజలకు క్షమాపణ చెప్పకపోతే రాబోయే రోజుల్లో మతోన్మాదులపై ప్రజలు కన్నెర్ర చేసి బుద్ధి చెప్తారన్నారు. అమిత్ షా తక్షణం అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉదతం చేస్తామని, అడుగడుగునా బిజెపి ఎంపీలను, ఎమ్మెల్యేలను ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పి ఉపేందర్, రామావత్ మిట్యా నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్, నాయకులు అజ్మీర సురేష్ నాయక్, కళ్యాణ లింగం, తాండ్ర ఆనందం, ఎండి మైబిలి, కనుకచారి, ఓద్య నాయక్, మేడే నరసింహ, సుధాకర్, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

రఘునాథ్‌పల్లిలో.....

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుండి భర్తరప్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ఆయా ప్రజా సంఘాల నాయకులు నల్లబెర్జనులు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు కడారి ఐలయ్య మైలారం వెంకటేశ్వర్లు పొదల లవకుమార్, కడారి ఆంజనేయులు, కడారి సుజాత పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానపరిచిన కేంద్ర మంత్రి అమిత్ షాను తక్షణమే బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్, రఘునాథ పల్లి, చిల్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం నల్లబ్యాడ్జీలతో అన్ని మండల కేంద్రాల్లో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, సాదం రమేష్, గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు, మైలారం వెంకటేశ్వర్లు, కడారి ఐలయ్య, కత్తుల రాజు, ఆవుల ప్రభాకర్, గద్ద కుమార్, కడారి సుజాత, ఆంజనేయులు, ఊరడి రవి, పోలు శ్రీనివాస్, లింగయ్య, పొదల లవకుమార్, మంద మహేందర్, సురేష్, యారా మోహన్, నాగరాజు, శాఖ కార్యదర్శి వంగపండ్ల సోమయ్య బూశెట్టి రాంబా బు, దైద కుమార్, మర్రి సతీష్, కలకోటి కొమురయ్య, సురేష్ పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న ,మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ పై వేగంగా మాట్లాడిన బిజెపి జాతీయనాయకులు అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పిలుపు మేరకు సోమవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రం లో రాజీవ్ చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, కే.ఐలయ్య, జక్కుల సోమన్న, బి.దేవోజీ, బి.చిలకమ్మా జి.కొమరమ్మ జి. లచ్చమ్మ జి.సోమక్క, బి.టక్కులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షి గా అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను హెూం మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని సోమవారం ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భూక్యా చందునాయక్ మాట్లాడుతూ భారత పార్లమెంట్ చరిత్రలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత పై వ్యంగంగా మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో చమంతుల సంపత్, మర్రి రవి, రమేష్, బాలరాజు, రాజు, శ్రీను, నర్సింలు, కుమార్ , అయ్యాలం భాస్కర్, చింతల రాజు, కర్ణకార్, శ్రీకాంత్,నవీన్, కృష్ణ, ప్రశాంత్, సమ్మయ్యలు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : అంబేద్కర్ పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఉద్దేశ్య పూర్వకంగానే అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారని, మంత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ముఖ్య అతిథిగా సోమయ్య హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, నీరటి కొమురయ్య, ఎర్ర రవి, కొమురయ్య, లక్ష్మి, శోభ, భారతమ్మలు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే భర్త రఫ్ చేయాలనీ సిపిఎం డిమాండ్ చేసింది. సోమవారం మండల కమిటీ ఆధ్వర్యంలో రోజున సిపిఎం కార్యాలయం నుండి బచ్చన్నపేట ప్రధాన చౌరస్తా వరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గారిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ర్యాలీ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతని అవ మానించేలా వ్యాఖ్యాలు చేసిన అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఇంజ ఎల్లయ్య, బైరగోని బలరా ములు, రామగళ్ల అశోక్, నరసింహస్వామి, బత్తుల చంద్రయ్య, కురుదుల సిద్ధయ్య, ఇంజ నాగయ్య, మినలాపురం మల్లయ్య, మానేపల్లి నిర్మల, కర్రె మమత , కొమ్ము శిరీష, జంగిటి లక్ష్మి, పాకాల నవనీత, పికిలి భాగ్య, బొట్టు సుమలత ,కస్తూరి కవిత మోత్కూర్ ఎల్లమ్మ బూరెల దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం డిసెంబర్ 31, 2024 www.navatelangana.com

సీఎంను కలిసిన త్రోబాల్ క్రీడాకారిని భాగ్య

- ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో కలిసిన క్రీడాకారిణి



నవతెలంగాణ-గూడూరు

మండలం కేంద్రంలోని గొల గూడెంకు చెందిన పారా ఒలంపిక్ త్రోబాల్ క్రీడాకారిని దివ్యాంగురాలు దయ్యాల భాగ్య సోమవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సహకారంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. గత వారంలో గూడూరు మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్ట సభలో దయ్యాల భాగ్య గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రత్యేకంగా సీఎం రేవంత్‌రెడ్డి కల్పిస్తానని హామీ ఇచ్చి కల్పించారు ప్రభుత్వం తనకు అన్ని విధాలుగా ఆదుకునేలా చూస్తానని మాటిచ్చి, మాటిచ్చిన విధంగానే ఆదుకుంటామని హామీ ఇచ్చారు పారా ఒలంపిక్స్ లో త్రో బాల్ పోటీలో భాగంగా గూడూరు ముద్దు బిడ్డ దయ్యాల భాగ్య గోల్డ్ మెడల్ సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు.

అందుబాటులో ఉంటా అండగా ఉంటా

మానుకోట నేతలకు కేటీఆర్ భరోసా



నవతెలంగాణ-మహబూబాబాద్

రాబోయే కాలంలో మానుకోట బీఆర్ఎస్ పార్టీకి నేతలకు అందుబాటులో ఉంటానని అండగా ఉంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు భరోసా ఇచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని మహబూబాబాద్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, టిఆర్ఎస్ నాయకులు మార్నేని రఘు దౌలాగర్ శంకర్, అంబాల శివకుమార్ కలిసి మహబూబాబాద్ మున్సిపాలిటీ పార్టీ వ్యవహారాలపై చర్చించారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మహబూబాబాద్ లో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో విజయవంతం చేయడం జరిగిందని దానికి శ్రమించిన ఎమ్మెల్సీకి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ నాయకులను అభినందించారు. రాబోయే కాలంలో పార్టీని బలోపేతానికి ప్రతిఒక్కరూ కష్టపడి పని చేయాలని ఎల్లవేళలా మీకు నేను అండదండగా ఉంటానని తెలియజేస్తూ అందరికీ పేరుపేరున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కాళోజీ వాకర్స్‌కు ఉత్తమ సేవా పురస్కారం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లోని కాళోజీవాకర్స్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించిందని అసోసి యేషన్ గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 33వ ఇంటర్నే షనల్ వాకర్స్ కన్వెన్షన్ ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరులో నిర్వహించారని, ఈకన్వెన్షన్‌లో వాకర్స్ ఇంటర్నేషనల్ 303 (వరంగల్, కరీంనగర్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల) పరిధిలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైందన్నారు. ఈసందర్భంగా జ్ఞాపికను రూ.ఐదువేల నగదు పురస్కారాన్ని కాళోజీ వాకర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ తరఫున గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ, అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, ప్రచార కార్యదర్శి రాచకొండ ఉపేందర్, వాకర్స్ ఇంటర్నేషనల్ బాధ్యుల చేతులమీదుగా అందుకున్నారని తెలియజేశారు. సభ్యులందరి సమిష్టి కృషి వల్లనే కాళోజీ వాకర్స్‌కు ఉత్తమ సేవా పురస్కారం వచ్చిందని, దీంతో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడా ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడంతో అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యారంగ పోరాటాలలో వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

ఎస్ఎఫ్ఐ డోర్నకల్ మండల కన్వీనర్ షేక్ మౌలానా



నవతెలంగాణ-డోర్నకల్/గార్ల:

విద్యార్థుల సమస్యలు, విద్యరంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ పోరాటాల వేగు చుక్కగా ఎస్ఎఫ్ఐ నిలిచిందని ఆసంఘం డోర్నకల్ మండల కన్వీనర్ షేక్ మౌలానా అన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డోర్నకల్ మండల కేంద్రంలో సోమవారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు విద్య శాఖామంత్రిని నియమించక పోవడం సిగ్గుచేటన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు గుండ్ల సాయి, దూపాటి లోకేష్, బి.రామ్‌చరణ్, వరుణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-కురవి :



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. అన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగుచేయలన్నారు. ఈకార్యక్రమంలో మనోజ్, వరుణ్, పూజేష్, స్వప్న, అక్షిత, హరిణి, అనూష, సరిత కార్తీక్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్సై క్రాంతి కిరణ్



నవతెలంగాణ-పెద్దవంగర:

న్యూ ఇయర్ వేడుకలు తల్లిదండ్రులతో కలిసి కుటుంబ సమేతంగా ఇళ్లలోనే ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళే వారిని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆకస్మిక తనిఖీలతోపాటు, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు.. యువత అల్లర్లు చేసి కేసుల పాలు కావొద్దని, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

అమిత్‌షాను మంత్రి పదవీ నుండి బర్తరఫ్ చేయాలి









- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్
- వామపక్షాల నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రధాని నరేంద్ర మోడీ క్యాబినెట్‌లోని కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోడీ నోరు విప్పాలని అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్‌తో పాటు వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం మహబూబాబాద్‌లో అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ(ఎం) సిపిఐ, న్యూ డెమోక్రసీ మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈ దేశానికి మహోన్న తమైనదని అలాంటి వ్యక్తిపై చేసిన వ్యాఖ్యలు సిగ్గుచే టన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం మూలంగానే కేంద్ర మంత్రి పదవి చేపట్టిన అమిత్ షా అంబేద్కర్ విమర్శించడం రాజ్యాంగ ఉల్లంగనేనన్నారు. ఈకార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు మండల వెంకన్న, చిన్న చంద్రన్నలు మాట్లాడగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, నాయకులు సమ్మెట రాజమౌళి, బానోతు సీతారాంనాయక్ దుడ్డేల రామ్మూర్తి, చాగంటి భాగ్యమ్మ, రావుల రాజు, చీపిరియాకన్న, ఎమగాని వెంకన్న, బానోతు వెంకన్న, దేవేందర్, రజాక్ నక్క సైదులు, కుమ్మరికుంట నాగన్న హేమానాయక్, సీపీఐ నాయకులు అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్, రవి చింతకుంట్ల వెంకన్న, మాస్‌లైన్ నాయకులు హెచ్.లింగన్న, గుజ్జు దేవేందర్, పైండ్ల యాకయ్యలు పాల్గొన్నారు.

గార్ల:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని వామపక్ష పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ, అలువాల సత్యవతి లు డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక నెహ్రూ సెంటర్ లో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమిత్‌షాను మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, ఎం.మాన్య, పి.నరసింహారావు, వెంకటరెడ్డి, ఎస్.నాగరాజు, ఐ.శ్రీను, పూర్ణ, శంకర్, మనోహర్, సునీల్, కోటయ్య తదితరులు ఉన్నారు.

నెల్లికుదురు:

పార్లమెంటులో అంబేద్కర్ పై అమానుషంగా కించపరుస్తూ మాట్లాడిన హోం మంత్రి అమిత్‌షా వామపక్షాలు నేతలు సోమవారం మండల కేంద్రంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు ఆలకుంట్ల సాయన్న, మాస్ లైన్ నాయకుడు ఈర్ల వెంకన్నలు మాట్లాడుతూ తక్షణమే అమిత్‌షా భారత దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్, న్యూ డెమోక్రసీ, చంద్రన్న, జిల్లా నాయకులు, ఆలకుంట్ల సాయన్న, జాటోతు భిక్షనాయక్, మాస్ లైన్ ఈర్ల వెంకన్న, సీపీఐ(ఎం) నాయకులు తోట యాకయ్య పెర్మన్ల పుల్లయ్య, కొట్టం వెంకన్న ఎల్లయ్య ఆకుల సాయిలు, రామ్ కోటి తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు:

పార్లమెంటులో అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి పదవీ నుండి బర్తరఫ్ చేయాలని తొర్రూరు పట్టణంలో సోమవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. తొర్రూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో వామపక్ష పార్టీలు సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ న్యూడెమోక్రసీ, న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంత్రి పదవీ నుండి బర్తరఫ్ చేయాలని ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, సీపీఐ జిల్లా నాయకులు హోమ భిక్షపతి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బుడుగుల లింగయ్య, ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ భారత పార్లమెంట్ చరిత్రలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత పై వ్యంగంగా మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. అంబేద్కర్‌ను అవమానపరిచే వాఖ్యలపై అమిత్ షాను మంత్రి పదవీ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడలపెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)పార్టీ మండల కార్యదర్శి ఎండీ.యాకూబ్, సీపీఐ మండల కార్యదర్శి బంధు మహేందర్, న్యూడెమోక్రసీ నాయకులు భిక్షపతి, నాయకులు జమ్మల శ్రీను, మార్క సాంబయ్య, వెంకటరెడ్డి, వీరన్న, మల్లయ్య, ముద్రబోయిన వెంకన్న, రాములు, ఎల్లయ్య, యాకయ్య, జంజిరాల శంకర్, ధారావత్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్:

కేంద్రం హోం శాఖామంత్రి అమిత్‌షా రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఐక్య కమ్యూనిస్టు పార్టీలు తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మార్తినేని పాపారావు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్, ఎంసీపీఐ నాయకులు మరిపెళ్లి మొగిలి మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్‌ను కించపరిచే, అగౌరవపరిచే వ్యాఖ్యలు చేయడం ఆయన హోదాకు తగదన్నారు. వ్యాఖ్యల పట్ల రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మోడెం వెంకటేశ్వర్లు, అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు, ఎఐసీటీయూ రాష్ట్ర నాయకులు జాటోతు బిచ్చునాయక్, దడువాయి సంఘం నాయకులు అంగోతు మంగీలాల్ , ఐఎఫ్‌టీయూ హమాలీ యూనియన్ కార్యదర్శి బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

నెరవేరనున్న నారాయణపురం రైతుల ఆకాంక్ష..

- ఎమ్మెల్యే మురళీ నాయక్ ప్రత్యేక చొరవ..
- భూభారతితో రైతుల సమస్యకి పరిష్కారం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోకి నూతనంగా వచ్చిన నారాయణపురం గ్రామ రైతుల కోరిక తీరనుంది. త్వరలో పట్టాదారుగా రైతులు మారనున్నారు. గత ప్రభుత్వంలో గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వలేదు. కొన్నేండ్లుగా పట్టాదారుగా ఉన్న రైతుల పేర్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకు వచ్చి రైతుల పేర్లు ఉండాల్సిన స్థానంలో ఫారెస్ట్ భూమి (అడవి) గా నమోదు చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొన్న సమస్య నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతితో సమస్య తొలగిపోయి, భూమిపై హక్కులు తిరిగి పొందేందుకు సమయం ఆసన్నమైంది. ఎమ్మెల్యే మురళీనాయక్ నారాయణపురం రైతుల సమస్యపై ప్రత్యేక చొరవ చూపారు. అసెంబ్లీ దృష్టి కి తీసుకెళ్లారు. దీంతో అధికారులు నారాయణపురం రైతుల పట్టా పుస్తకాల్లో ఉన్న అడవి అనే పదాన్ని తొలిగించారు. మళ్ళీ సర్వే చేసి అర్హులయిన రైతులకు పట్టాలు అందనున్నాయి. రేవంత్ సర్కార్ నిర్ణయం పట్ల గిరిజనులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా నారాయణపురం రైతుల తరుపున ప్రత్యేకంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) క.వీరబ్రహ్మాచారి సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం ఆదేశాల్లో జారీ చేశారు. ఈసోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా (104) దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈప్రజావాణి కార్యక్రమంలో డీసీవో వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీవో రవీందర్‌రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డీవీహెచ్‌వో డాక్టర్ కిరణ్‌కుమార్, డీహెచ్‌వో మరియన్న, డీడీ గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలి

జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



జాతీయ గ్రామీణ ఉపాధి పనికి సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులను గ్రామ సభలో లబ్ధిదారులుగా ఎంపిక చేసి ప్రతి సంవత్సరం రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య, సహాయ కార్యదర్శి కుర్ర మహేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ అందజేశారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు తేలూరి వీరభద్రం, జిల్లా నాయకులు జక్కుల లింగన్న, పులి వెంకటేశ్వర్లు, లింగోజు బ్రహ్మచారి, ఎల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-గార్ల:

కేంద్ర ప్రభుత్వం మూడవ రైల్వే లైను వేయడం వల్ల పేదల రైతుల భూములు కోల్పోతున్నారని వారికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు పాక వెంకన్న, గౌని మల్లేష్‌లు డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారాన్ని చెల్లించాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ఆదుకుంటామని వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పే పాలకులు వాళ్ళ విధానాల వలన నష్టపోతున్నారని నష్టపరిహారం ఇవ్వకుంటే అందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో శ్రీరాములు, వెంకన్న, రంగారావు, లచ్చు, కృష్ణ, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల దాడులను ఖండించండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న దళిత హెడ్మాస్టర్ రాములుపై మతోన్మాద మూకలు భక్తి ముసుగులో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. సోమవారం సీఐటీయూ ఆఫీసులో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయుడిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, మతోన్మాదుల దుష్ట చర్యలను ఖండించారు. ఈసమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి:ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహబూబాబాద్

నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయిమెంట్స్ బకాయిలు తక్షణమే తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ బాలుర కళశాల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను ఎస్ఎఫ్ఐ కాలేజ్ కమిటీ అధ్యక్షుడు రాము ఎగురవేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు నూతన విద్యా విధానాన్ని అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కళ్యాణ్, మహేష్, పట్టణ నాయకులు వినయ్, మహేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రంలో జైకిసాన్ రైతు పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ వార్షిక క్యాలెండర్‌ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈప్రాంతంలో అనేకమంది వ్యవసాయంపై ఆధారపడుతున్నారని, కొందరు రైతులు కలిసి సంఘాలుగా ఏర్పాటు చేసుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడపడం చాలా గొప్ప విషయమన్నారు. ఈసందర్భంగా సంఘం నాయకులు చైర్మన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షులు సంకేపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు మూల భూలోకరెడ్డి, ప్రధాన కార్యదర్శి గండి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వంగాల కొమ్మలరెడ్డి, సంఘం బాధ్యులు మార్తినేని పాపారావు, కొమ్మాల జహేందర్‌రెడ్డి, ఆకుల సుధాకర్ కాంతల వెంకట్‌రెడ్డి, బొబ్బల మహేందర్‌రెడ్డి, బొడ్డు భిక్షం, చెన్నూరి అమరేందర్‌రెడ్డి, వేం వీరారెడ్డి, ఎడవెల్లి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదిగిన గోపాల్‌రావు

- మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



క్రమశిక్షణతోఉన్నతస్థాయికి ఎదిగిన కె.గోపాల్ రావు జీవితం అందరికీ ఆదర్శమని మాజీ జడ్పీటీసీ మంగళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం తొర్రూర్ మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెం డెంట్‌గా పనిచేసి పదవి విరమణ పొందిన గోపాల్ రావు పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.జీవితంలో అనేక కష్టాలు ఎదుర్కొని సూపరింటెండెంట్ స్థాయికి ఎదిగి నిజాయితీగా క్రమశిక్షణతో అందరితో గౌరవ మర్యాదలతో మెలిగి మండల ప్రజా పరిషత్ పరిపాలనలో గోపాల్ రావు సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈసందర్భంగా పదవి విరమణ పొందుతున్న గోపాలరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజయ్య, ఎంపీడీవో నర్సింగరావు, ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి లతో పాటు వేణుగోపాలరావు బంధువులు, స్నేహితులు పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల చేతిలో రూ.8.14 లక్షలు టోకరా..!

సైబర్‌క్రైమ్స్‌కు ఫిర్యాదు..

నవతెలంగాణ-గార్ల:

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి రూ.ఎనిమిది లక్షల 14 వేలు పోగొట్టుకున్న సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై ఎస్‌కే.రియాజ్‌పాషా తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బుద్దారంతండాకు చెందిన వాంకుడోత్ సంతోష్ అనే ప్రయివేట్ ఉద్యోగి కడప జిల్లాలో ఓ జూవైలరి షాపులో ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 5వ తేదీన 447873078154 అనే నెంబర్‌తో ఫోన్ కాల్ రాగానే లిఫ్ట్ చేయడంతో రెండు గంటల తరువాత సిమ్ బ్లాక్ అయినట్లు గుర్తించి సిమ్ నెట్‌వర్క్ కంపెనీకి ఫిర్యాదు చేశాడు. ఈనెల 17వ తేదీన గార్లలోని వికాస్ బ్యాంకుకు వచ్చి ఎకౌంట్ తనిఖీ చేయగా తన తల్లి భారతీ ఎకౌంట్‌లో నుండి రూ.5 లక్షల 63 వేలు పోయినట్లు, తన ఎకౌంట్‌లో చూడగా రూ.లక్ష 23 వేలు, జీతం ఎమౌంట్ రూ.లక్ష 28 వేలు మొత్తంగా రూ.8 లక్షల 14 వేలు పోయినట్లు తెలిపారు. 28వ తేదీన సైబర్ క్రైం 1930కి ఫిర్యాదు చేసి, స్థానిక స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై రియాజ్ పాషా మాట్లాడుతూ గుర్తు తెలియని నెంబర్ల నుండి కాల్స్, మెసేజ్ లింక్‌లు వస్తే ఫోన్‌లు ఎత్తడం, లింక్‌లు క్లిక్ చేయవద్దని కోరారు. అలా సైబర్ నేరగాళ్ల చేతిలో పడినట్లు గుర్తిస్తే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఇలాంటి విషయాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
6
మంగళవారం డిసెంబర్ 31, 2024



ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణిలో పలు సమస్యలపై స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి ప్రజల నుండి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై (122) ఆర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించి ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటా యిస్తూ, ఆయా సమస్యలను మానవతాదృక్పథంతో త్వరితగతిన పరిష్క రించాలని సూచించారు. నేటి ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 36, జిల్లా పరిషత్ 18, కలెక్టరేట్ 10, జిడబ్ల్యుఎంసి-8, డిఆర్‌డిఓ-6, జిల్లా పంచా యతీ అధికారి-8, విద్యాశాఖ-6, లీడ్ బ్యాంక్ మేనేజర్-5, వైద్య ఆరోగ్యశాఖ-5, పోలీస్ శాఖ-4,ఇతర సమస్యలపై 16దరఖాస్తులు వచ్చాయి.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతిపై సమీక్షించిన కలెక్టర్

ప్రజావాణి అనంతరం ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ది చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటి వరకు సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ యాప్‌లో సర్వేయ ర్లు ప్రభుత్వ మార్గదర్శ కాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిఆర్‌ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ కౌసల్యా దేవి, జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణంలోని వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలోని గ్రౌండ్‌లో అండర్-16 బాలబాలికల జోనల్ స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామీణస్థాయిలో యువతి యువకులను క్రీడల్లో వారి నైపుణ్యం పెంపొందించేలా 20ఏండ్ల ప్రోత్సాహం మళ్లీ నేడు కళ్లకు కట్టినట్లుగా గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీలు ప్రారంభం కావడంతో వర్ధన్నపేట నియోజకవర్గంలోని మూడు మండలాల్లో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన నేషనల్ స్థాయి కబడ్డీ క్రీడాకారుడు ఎండి షాబీర్ అలీ ప్రోత్సాహంతో సొమవారం ఈ క్రీడా పోటీలను వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్‌ఖన్నా, వర్ధన్నపేట సీఐలు ప్రారంభించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ పలువురు క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. 8మహిళా, 12బాలుర జట్టులతో కబడ్డీ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో పీఈటీల అసోసియేషన్ అధ్యక్షులు హసనోద్దీన్ జోనల్‌స్థాయి కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ షాబీర్‌అలీ, 3వ వార్డు, కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం, 1వ వార్డు కౌన్సిలర్, సమ్మెట శ్రీనివాస్, రాయిని రవీందర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్, ఎండీ అన్వర్, చీటూరి రాజు, దుబ్బాక శివ, నాయిని రాజురెడ్డి, ఎండీ అంజాద్, పిఈటిలు జి. కుమారస్వామి, బి ముఖర్జీ,కే శ్రీనివాసులు, ఎం నరేష్, ఏ. సందీప్ కుమార్,బి. లక్ష్మి, నీరంజన్ మూడు మండలాల క్రీడాకారులు స్థానికులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

చెన్నారావుపేట ఎస్సై రాజేష్‌రెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని చెన్నారావుపేట ఎస్సై రాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యసనం, సైబర్ నేరాల ప్రమాదాలపై విద్యార్థులకు, కాలేజీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి పోకుండా, సరైన మార్గంలో నడవాలన్నారు. సైబర్ నేరాలపై ప్రసంగిస్తూ, డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తగా ఉండాలని, పాస్‌వర్డ్ భద్రత, వ్యక్తిగత సమాచారం రక్షణ, అనైతిక ఆన్‌లైన్ ప్రవర్తనలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డీన్ అఫ్ అకాడమిక్ హమీద్‌పాషా,జోస్ మెర్రి, డాక్టర్ గౌతమి, డాక్టర్ సంధ్యారాణి, జవహర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సందీప్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు వంట సామగ్రి అందచేత

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని మైలారం అయ్యప్ప కమిటీకి సోమవారం ఎస్ఆర్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి వంట సామగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప మలదరణ స్వాములలు వంట చేసుకోవడానికి సరైన వంట సామాగ్రి లేదని తెలియడంతో వారికి 25వేల రూపాయల విలువైన సామాగ్రిని అందజేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రమేష్‌రావు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నగరంలోని జేఎంఎం పాఠశాల అధినేత నెమరుగోమ్ముల రమేష్‌రావు అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం ట్రస్మా వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జునారెడ్డి మాట్లాడుతూ ట్రస్మా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఆదివారం ఆన్‌లైన్ ద్వారా జరిగిన ఎన్నికల్లో వరంగల్ జిల్లా నుండి 92శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రమేష్‌రావును గెలిపించిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు నాగార్జునారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వడుప్స, ట్రస్మా ప్రతినిధులు వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, రాధాకృష్ణ, గిరిధర్, డాక్టర్ సామల శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవ గ్రామసభ

నవతెలంగాణ-నెక్కొండ



మండలంలోని సీతారాంపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవ గ్రామసభ గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు డిప్యూటీ తహసిల్దార్ పల్లకొండ రవి హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అంబేద్కర్ కలలు కన్న సమాజాన్ని నిర్మాణం చేయాలని, అంటరానితనం రూపుమాపీ సమానత్వం కొరకు సామాజిక చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని, ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివద్ధిలో ముందుండాలన్నారు. ప్రజల వినతులను స్వీకరించి తగిన పరిష్కారం చేస్తామని, పౌరహక్కుల ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ సభ్యులు మాంకాల యాదగిరి, సీసీ శారదా, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, అంగన్వాడీ టీచర్ బుజ్జమ్మ, ఆశా వర్కర్ మమత, జూనియర్ అసిస్టెంట్ రాజేష్, మాజీ సర్పంచ్ చంద్రమౌళి పాల్గొన్నారు.

ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

- గుడిసె వాసులకు పట్టాలిచ్చి, గృహాలు నిర్మించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రత్నమాల, బాబు
- ఖిలా వరంగల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఖిలా వరంగల్ మండలం తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి, పక్క గృహాలు నిర్మించాలని, గుడిసె వాసులందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు నలిగంటి రత్నమాల సింగారపు బాబులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆ పార్టీ ఖిలా వరంగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నలిగంటి రత్నమాల, సింగారపు బాబులు మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలం తూర్పు నియోజకవర్గంలోని 16వార్డులలో సీపీఐ(ఎం) ఖిలా వరంగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల సర్వే నిర్వహించగా ఆ సర్వేలో 2,630 కుటుంబాలు సొంత ఇల్లు లేక కిరాయి ఇండ్లలో జీవిస్తున్నట్లు తమ దఋష్టికి వచ్చిందన్నారు. తూర్పు నియోజకవర్గంలోని గుడిసేవాసులందరూ దాదాపుగా మైసయ్యనగర్, ఏసి రెడ్డినగర్, చింతల్, ఆర్ఎస్ నగర్, జ్యోతిబాసు నగర్, కాశికుంట, లెనిన్ నగర్, బాంబే కాలనీ, గణపతి నగర్, లక్ష్మీపురం సీపీఐ(ఎం) కాలనీ, డీకే నగర్, నానామియా తోట, మల్లు స్వరాజ్ నగర్‌లలో 6,800 గుడిసెలు సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేయించడం జరిగిందన్నారు. గుడిసె వాసులందరికీ ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అర్హులైన వారికి ఆవాస్ యోజన పథకంలో, రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని వాగ్దానం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, గుడిసెవాసులందరికీ పట్టాలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) తరపున విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని అలవర్చుకోవాలి

- కబడ్డీ పోటీల్లో సీఐ టీం విన్
- క్రీడాకారులను ఉత్తేజపరిచిన పోలీసులు

నవతెలంగాణ-వర్ధన్నపేట



విద్యార్థులు, యువత క్రీడానైపుణ్యాన్ని అలవర్చుకుని క్రీడల్లో ఉత్తమ కనబరిచి కాబోయే సీఐ డీఎస్పీలు కావచ్చునని, క్రీడలలో రాణించిన వారికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం ఇస్తుందని వర్ధన్నపేట సిఐ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో మూడు మండలాల స్థాయి జోనల్ కబడ్డీ బాలుర, బాలికల జట్టు క్రీడ పోటీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను ఉత్తేజపరిచారు. కాసేపు బాలుర జట్టులలో ఒక టీంలో ఉంటూ కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఒక క్రీడా జట్టులో సీఐ శ్రీనివాసరావు మరొక టీంలో ఎస్సై చందర్‌లు క్రీడాకారులతో కలిసి ఆడారు. సిఐ శ్రీనివాసరావు ఒక టీంలో విన్ అయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో క్రీడల్లో రాణించి ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారు ఉద్యోగాలలో ప్రస్తుతం రాణిస్తున్నారని, ఒకప్పటిలాగా క్రీడలకు ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ ప్రోత్సాహం కరువైందన్నారు. ప్రభుత్వపరంగా సీఎం కప్పు లేదా పలు కార్యక్రమాల్లో ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు కొంతమంది దాతల సహకారంతో క్రీడలులను ముందుకు తీసుకెళ్తున్నారు తప్ప, ప్రత్యేక ఉత్సాహం కరువైందన్నారు. క్రీడల్లో రాణించిన వారు ప్రత్యేకంగా పోటీ పరీక్షల్లో విజయం సాధించి డైరెక్ట్‌గా ఎస్ఐలు, సిఐడి, ఎస్పీలు కావచ్చు అన్నారు. గ్రామీణ స్థాయిలో కబడ్డీ క్రీడలను ప్రోత్సహించిన నిర్వాహకులను సీఐ అభినందించారు కార్యక్రమంలో ఎస్సై చందర్ స్థానిక కబడ్డీ క్రీడ నిర్వాహకులు జోనల్ స్థాయి క్రీడాకారులు స్థానికులు పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చెరువుకొమ్ము తండాలో సోమవారం అధికారులతో కలిసి ఇందిరమ్మ సర్వే పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు.ప్రతీ గ్రామంలో నిరుపేదరులను గుర్తించి వారికి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు పని చేస్తున్నారన్నారు. మండలంలోని 33గ్రామాలో సర్వే ను వేగవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. మండలంలోని పలు పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం, తాగునీరు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించే విధంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ అర్హులను గుర్తించి ప్రజా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్‌నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, చెరుకొమ్ముతండా గ్రామ పార్టీ అధ్యక్షుడు భావుసింగ్, నాయకులు రాజు నాయక్, వీరన్న, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్‌నాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది పాగొన్నారు.

మాదకద్రవ్యాల వ్యసనాలకు లోనుకావొద్దు

నవతెలంగాణ-నర్సంపేట



మాదకద్రవ్యాల వ్యసనాలకు లోనుకావద్దని సీఐ డీ.రమణమూర్తి అన్నారు. సోమవారం మండలంలోని లక్నెపెల్లిలోని బిట్స్ కళాశాలలో మాదకద్రవ్యాల నియత్రణ, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 1930టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి సైబర్ క్రైమ్ ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ జీ.అరుణ్, సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి ఈ నెల 31న న్యూ ఇయర్ వేడుకలలో అవంచానీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పట్టణంలో ముందస్తు వాహనాల తనిఖీ చేశారు. పలువురు వాహనచోధకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. న్యూ ఇయర్ వేడుకలు ఇంటి వద్దనే కుటుంబ సభ్యులతో పాలుపంచుకోవాలని, మద్యంతాగి ఇతరులు ఇబ్బందులు కలుగజేయవద్దని సీఐ రమణమూర్తి అన్నారు. లేకపోలే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుండి తొలగించాలి

నవతెలంగాణ-నర్సంపేట



డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అవమానించి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను పదవీ నుంచి తొలగించాలని సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకులు గంగుల దయాకర్, ఎలగంటి రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో అమిత్‌షా వాఖ్యలు నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ పై రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. హోం శాఖ మంత్రి అమిత్ షాన్ వెంటనే భర్త రఫ్ చేయాలన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్‌షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్‌ను కించపరిచే, అగౌరవపరిచే వ్యాఖ్యలు చేయడం బాధ్యత రహితమన్నారు. రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు బాద్రజి, వెంకన్న, పీవైఎల్ నాయకులు అశోక్, రాజు ప్రదీప్, పీవోడబ్ల్యు నాయకురాలు లక్ష్మక్క తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

స్పీడ్ బ్రేకర్ వల్ల నిండు ప్రాణం బలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ ఓసిటి రోడ్డులోని స్పీడ్ బ్రేకర్ వల్ల ఓనిండు ప్రాణం బలైంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నగరంలోని ఎంహెచ్ నగర్‌కు చెందిన పథ్వికిరణ్ (34) అనే వ్యక్తి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. నాలుగు రోజుల క్రితం పధ్వి కిరణ్ తన ద్విచక్ర వాహనంపై ధర్మారం నుండి కాశిబుగ్గకు వస్తున్న క్రమంలో ఓసిటి రోడ్డు వద్ద స్పీడ్ బ్రేకర్ వల్ల అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని ఎంజీఎం హాస్పిటల్‌లో చేర్పించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో చేర్పించగా అక్కడి వైద్యులు పథ్వి కిరణ్‌కు ఆపరేషన్ సైతం నిర్వహించారు. కానీ సోమవారం ఆరోగ్యం క్షీణించడంతో పధ్వి కిరణ్ మరణించారు. కాగా మతునికి భార్య నళిని, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాశిబుగ్గ, ఓసిటీ ప్రధాన రహదారులలో విద్యుత్ దీపాలు సరిగా లేకపోవడం వల్ల వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధి దీపాలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మళ్లీ కనిపించిన పులి

భయాందోళనలో ప్రజలు

తప్పుడు సమాచారం ఇచ్చిన ఫారెస్ట్ అధికారులు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలో పులులు గత ఐదు రోజులుగా సంచారం కొనసాగిస్తూ కొండాపూర్, రుద్రగూడెం, నల్లబెల్లి తదితర గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.



ఆదివారం ఫారెస్ట్ అధికారులు మండలంలో డ్రోన్ కెమెరాలు ఉపయోగించి పులిమకాం వేసిన ప్రదేశాలను, పులి అడుగులను పరిశీలించి వెళ్లిపోయిందని తప్పుడు సమాచారం అందించారు. తప్పుడు సమాచారంతో పులి వెళ్లిపోయిందని రైతులు, కూలీలు బయటకు వచ్చి పనులలో నిమగ్నమయ్యారు. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోయేలా ఉన్నాయంటూ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సోమ వారం ఉదయం నల్లబెల్లి క్రాస్ నుండి పంతులుపల్లె గ్రామానికి వెళ్లే దారిలో పులి పిల్లను చూసినట్లు అక్కడి రైతులు తెలుపగా స్థానిక ఎస్సై, సిబ్బంది వెంటనే ఆ ప్రదేశానికి వెళ్లి వెతికినప్పటికీ వ్యవసాయ చేనులలో తప్పించుకొని పోయింది. నల్లబెల్లి రుద్రగూడెం శనిగరం పంతులుపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు, ఎస్సై సూచించారు.



జనవరి 1నుంచి సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల నిరవదిక సమ్మె

నవతెలంగాణ-నర్సంపేట

సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ తెలిపారు. సోమవారం సివిల్ సప్లయ్ కార్పొరేష్ మేనేజర్ సంధ్యారాణికి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా మునీశ్వర్ మాట్లాడుతూ సివిల్ సప్లయ్ గోదాములలో పని చేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 18న సమ్మె నోటీసుల ఇచ్చామని తెలిపారు. కార్మికులకు పెంచిన రేట్ల జీవోను ఇవ్వాలని కోరినప్పటికీ పట్టించు కోలేదన్నారు. దీన్ని నిరసిస్తూ జనవరి 1నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి పెంచిన రేట్లను జివో జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఆడపిల్ల చదివే ఇంటికి వెలుగు..

నవతెలంగాణ-నర్సంపేట

ఆడపల్ల చదివు ఆ ఇంటికి వెలుగునిస్తుందని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. మండలంలోని రామవరం గ్రామానికి చెందిన కొరబోయిన కుమారస్వామి-రమ దంపతుల కూతురు సుష్మా ముదిరాజ్ ఇటీవల గ్రూఫ్-4 ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించి ఉద్యోగం సాధించగా శు భాంక్షలు తెలిపి సన్మానించారు. అట్టడుగులో ఉన్న ముదిరాజ్ కుటుంబాల అడపల్లలు చదువుల్లో ప్రతిభను సాధించి తల్లిదండ్రులకు అండగా నిలువాలన్నారు. సుష్మా పట్టుదలతో చదివి గ్రూఫ్-4లో ప్రతిభను చాటి ఉద్యోగం సాధించడం అభినందనీయమన్నారు. ఆడపిల్లలు సుష్మాను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్న రాజు, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవులు, మండల నాయకులు జెట్టబోయిన రాజేందర్, కమలహాసన్, సంకెళ్ల స్వామి, మురళి, రామవరం, జినుకుల పెద్దచంద్రమౌళి, మణిదీప్, స్వామి, జ్యోతి పాల్గొన్నారు.



వృద్ధులకు బట్టలు పంపిణీ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని పరితోమా దేవాలయంలో పాస్ట్రెంట్ సెక్రటరీ నాగేల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని వృద్ధులకు డాక్టర్ ఎన్ సామెల్ బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సంపాదించిన దానిలో కొంతవరకు పేదలకు అందించడం సంతోషకరంగా ఉందని,సుమారుగా 75కుటుంబాలకు బట్టలను పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో రేవ పాస్టర్ ప్రసాద్, కనకం నవీన్, నాగేల్లి పావని, మణికొండ భారత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మోకుదెబ్బ ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-నల్లబెల్లి

గౌడ జనహక్కుల పోరాట సమితి మూకుదిబ్బ ఆధ్వర్యంలో సోమవారం నల్లబెల్లి ఎస్సై వి గోవర్ధన్‌కు పూలగుచ్చం అందించి శాలువాతో సన్మానం నిర్వహించారు. మండలంలోని గీత కార్మికులు శాంతిభద్రత విషయాలలో పోలీసులకు సహకరించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, తిప్పని రవీందర్‌గౌడ్, రవిగౌడ్, సదయ్యగౌడ్, యాదగిరిగౌడ్, రమేష్‌గౌడ్ భీమ్‌గౌడ్, కోటిగౌడ్, ఇతర గౌడ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.



నీటి సమస్యను తీర్చిన మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని నియోజకవర్గం మహాదేవపూర్ మండలం నాగపెల్లి గ్రామంలో ఎస్సీ నేతకాని కాలనీవాసులు నీటి సమస్యతో ఇబ్బంది పడు తున్నారు. ఈ విషయంను ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ -శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గుర్సింగబాపు విన్నవించారు. స్పందించిన ఆయన డీఎంఎఫ్‌టి నిధుల నుండి బోర్, మోటర్ మంజూరు చేశారు. సోమవారం మాజీ ఎంపీపీ గురుసింగబాబు,యువ నాయకులు కొండగొర్ల సంతోష్ ఆధ్వర్యంలో బోర్ వేశారు. బోరు, మోటర్ మంజూరు చేయించి నీటి సమస్యను తీర్చిన మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కోటగుళ్ళలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి గణపేశ్వరునికి, పంచామృతాలతో రుద్రాభిషేక నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని, భవాని మాతను ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు పూలమాలతో అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



బాధితులకు మొబైల్ ఫోన్లు అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం నైన్‌పాక గ్రామానికి చెందిన ఉమ్మనవేని మల్లేష్ మూడు రోజుల క్రితం నైన్‌పాక గ్రామ సెంటర్‌లో పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో ఆయన స్మార్ట్ ఫోన్ ఎక్కడో పడిపోయింది. చిట్యాల పోలిస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా చిట్యాల పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ని గుర్తించి సోమవారం మల్లేష్‌కు అందజేశారు. మొబైల్‌ను గుర్తించడంలో సహాయపడిన ఉమెన్ కానిస్టేబుల్ కోమల, కానిస్టేబుల్ లాల్‌సింగ్‌ను ఎస్ఐ శ్రావణ్ కుమార్ అభినందించారు.

అలాగే మహదేవపూర్ గ్రామానికి చెందిన ఎండీ ఇంతియాజ్‌ఖాన్ తనకు చెందిన మొబైల్ ఫోనును, పెద్దంపేట గ్రామానికి చెందిన జనగాం ప్రవీణ్ తనకు చెందిన మొబైల్ ఫోనును పోగొట్టుకున్నారు. కాగా మహదేవపూర్ పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను గుర్తించి సోమవారం ఎస్ఐ కే పవన్‌కుమార్ వారికి అప్పగించారు. మొబైల్ ఫోన్లను గుర్తించడంలో కృషిచేసిన కానిస్టేబుల్ నాగేంద్ర ప్రసాద్‌ను ఎస్సై పవన్‌కుమార్ అభినందించారు.



ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని గాదంపల్లి గ్రామంలో శ్రీ హనుమత్ సహితి శివ పంచాయతన ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ అడ్వాలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు, టిప్పర్ ఆనర్స్ హెల్పర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు అజ్మీరా రాజు నాయక్ తన వంతుగా రూ.5,015 ఆర్థిక సాయం సోమవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు మండల రాహుల్,నర్సింగరావు,ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఘనంగా పుట్ట మల్లన్న బోనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం గ్రామపంచాయతీ లోని సబ్ స్టేషన్ సమీపంలో సోమవారం పుట్ట మల్లన్న బోనాలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ టిపిసిసి స్టేట్ సెక్రటరీ అంగోత్ సుగుణ, డీఎంసీసీ జనరల్ సెక్రెటరీ ఎలుబాక సుజాత, వార్డ్ మెంబర్ గౌరు దేవి, మహిళలు అందరూ కలిసి పుట్ట మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం శోభాయమానంగా జరుపుకునే ఈ మల్లన్న బోనాలకు జనం భారీగా తరలొచ్చారు.



క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు సోమవారం టీషర్ట్స్ పంపిణీ చేశారు. కీర్తిశేషులు మచ్చిక పోశాలు జ్ఞాపకార్థం వారి కుమారుడు నాగరాజు క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు.

ఉపాధ్యాయుల రాష్ట్రస్థాయి క్రికెట్ కప్ విజేత ములుగు జట్టు

నవతెలంగాణ-వాజేడు



తెలంగాణలో జరిగిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నీలో విజేతగా ములుగు జిల్లా నిలిచింది. తెలంగాణ టీచర్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా దసరా సెలవులలో 24 జిల్లాల జట్లు నాలుగు వేదికలలో టోర్నమెంట్ నిర్వహించగా,సూపర్-8కు అర్హత సాధించిన ఎనిమిది జట్లకు వరంగల్(హన్మకొండ)లోని కాకతీయ యూనివర్సిటీ క్రికెట్ మైదానంలో క్వార్టర్ ఫైనల్లో నాగర్ కర్నూల్ జట్టు ను,సెమీఫైనల్లో జగిత్యాల జట్టు ను ఓడించిన ములుగు జిల్లా జట్టు ఫైనల్‌కు చేరుకొని, భద్రాద్రి కొత్తగూడెం పై జరిగిన ఫైనల్లో విజయభేరి మోగించి కప్పును కైవసం చేసుకోవడం జరిగింది. ములుగు జిల్లా జట్టులో సభ్యులు రమేష్,(వాజేడు) జయేందర్ వాజేడు),సాగర్ (వాజేడు),రాంబాబు(వాజేడు)వెంకటేష్ (వాజేడు),రాజేష్ (వాజేడు),వంశీ (వెంకటాపురం),ప్రదీప్ (వెంకటాపురం)మొదలగు ఉపాధ్యాయులు ప్రాతినిధ్యం వహించారు.

మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు

నవతెలంగాణ - ములుగు



మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించి, వారి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి సంపత్ రావు తెలిపారు. సోమవారం ములుగు మండల కేంద్రంలోని నవభారతి మండల సమాఖ్య కార్యాలయంలో వివోఏ ల సమీక్ష సమావేశంలో సంపత్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సంఘంలో లేని సభ్యులందరినీ సంఘంలో చేర్పించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎఫ్పిజి (ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ గ్రూప్‌లు) ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో పాల ఉత్పత్తులను పెంచడానికి మహిళా సంఘ సభ్యులకు రుణాలు అందించి పాడి గేదెలు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. పెరటి కోళ్ల పెంపకం పై అందరికీ అవగాహన కల్పించాలని, గ్రామాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచాలని సూచించారు. అనంతరం నూతన సంవత్సర వేడుకల్లో ముందస్తుగా కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది అదనపు కలెక్టర్‌కి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం సతీష్, ఏపీఎం మహమ్మద్ పాషా, సీసీలు జవహర్, చంద్రమౌళి, సాంబయ్య, భీమా, లక్ష్మి, విజయ, సునీత, వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.

తక్కలపల్లి రామారావు మృతి బీఆర్ఎస్‌కు తీరనిలోటు

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు



తక్కలపల్లి రామారావు మృతి బీఆర్ఎస్‌కు, ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం ఆమె ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తక్కలపల్లి రామారావు గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన స్వగృహంలో ఆయన మృత దేహానికి పూలమాలవేసి, గులాబీ జెండా కప్పి నివాళులర్పించారు. అంతరం ఆయన అంత్య క్రియలలో పాల్గొన్నారు. మలి విడత తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా పని చేసిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రె సమ్మయ్య, దుర్గం రమణయ్య, రమేష్ రెడ్డి, మహేశ్, విజయరాం నాయక్, తిరుపతి,అంజన్ రావు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాలోని కొత్తూరు గ్రామములో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తక్కలపల్లి రామరావు గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ములుగు మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ సమాచారం మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణరావు, మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కాశిందేవిపేట గ్రామంలో ఉప్పుల సాంబశివరావు రఘుపతి తండ్రి మరణించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా కార్యకర్తలను కాపాడుకుంటామని, కార్యకర్తలు అధైర్య పడకుండా ఉండాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వినయ్‌కుమార్, సర్పంచ్ వెంకటస్వామి. సీనియర్ నాయకులు వేల్పూరి సత్యనారాయణరావు, కాసిందేవిపేట మాజీ ఎంపీటీసీ స్వామిరావు, గడ్డం మీద భాస్కర్ బైకానీ ఓదెలు. ముడతనపల్లి మోహన్, శానికొమ్ము ఆదిరెడ్డి, నేరల్ల శంకర్, కవ్వంపెల్లి బాబు తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఈఐఆర్ పోర్టల్ ద్వారా
55 మొబైల్ ఫోన్లు రికవరీ

బాధితులకు అందజేత : జిల్లా ఎస్పీ డాక్టర్ పి శబరీష్

నవతెలంగాణ - ములుగు

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా జిల్లా పోలీసులు రికవరీ చేసిన 55 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ పి శబరీష్ సోమవారం తెలిపారు. సిఇఐఆర్ పోర్టల్ ద్వారా భాధితుల మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని ఎస్పీ శబరీష్ తెలియజేసారు. జిల్లాలో స్పెషల్ టీమ్స్‌ని ఏర్పాటు చేసి గత నెల రోజుల వ్యవధిలోనే 55 మొబైల్ ఫోన్లను కనిపెట్టి భాధితులకు అప్పగించినట్లు చెప్పారు. 2024లో మొత్తం 404 మొబైల్స్ రికవరీ చేసినట్లు తెలిపారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సిఇఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకుంటే మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు. ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలిస్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, సీసీఎస్ కానిస్టేబుళ్లు రాజ్ కుమార్, నాగరాజు, మధు, ఐటీ కోర్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్‌ను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్‌స్పెక్టర్ అజయ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, సీసీఎస్, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



బాల కార్మిక నిర్మూలనకు మేము సైతం

ఎన్జీవో భూపాలపల్లి డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బాల కార్మిక నిర్మూలనకు మేము సైతం కృషి చస్తామని జస్ట్ రైట్స్ ఆఫ్ చిల్డ్రన్స్ కైలాస సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ (సహాయ వెల్ఫేర్ అసోసియేషన్) ఎన్జీవో భూపాలపల్లి డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో బాలబాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం నిర్వహించబోతున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో తాము భాగస్వాములం అవుతామని అన్నారు. బాలికల అపహరణ లేని సమాజ నిర్మాణం కోసంకృషి చేస్తా మని అన్నారు. చిన్న చిన్న కారణాల వల్ల ఇంటి నుండి వెళ్లిన చిన్నారులు, జనసాంద్రత రద్దీగా ఉన్న ప్రదేశాల వద్ద తప్పిపోయిన పిల్లలు బాల కార్మికులుగా మారడం ప్రమా దాలకు గురికావడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రుల నుండి విడిపోయిన పిల్లలని వెతికి వారిని వారి కుటుంబాన్ని కలిపేవిధంగా కృషి చేయడంలో తమవంతు సహాయం అందిస్తామని అన్నారు.



గౌడ సొసైటీలను పునరుద్ధరించాలి

తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు టి శ్రీకాంత్‌గౌడ్, గౌడ జేఏసీ జిల్లా అధ్యక్షులు ఎం భిక్షపతిగౌడ్

నవతెలంగాణ - ములుగు

ములుగు ఏజెన్సీ ప్రాంతంలోని గౌడ సొసైటీలను పునరుద్ధరించాలని ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తులకు ఎస్టి సర్టిఫికెట్ ఇవ్వాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్, గౌడ జేఏసీ జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ కోరారు. సోమవారం ములుగు జాయింట్ కలెక్టర్ మహేందర్ జీకి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో గౌడ కులస్తులు తాటి చెట్టు పై నుండి పడి మరణిస్తే ఎక్స్‌గ్రేషియా రావడం లేదన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఏజెన్సీ ప్రాంతాలలో గౌడ సొసైటీలను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి రాజు గౌడ్, ఓ మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కోర్టుకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కోర్టుకు సోమవారం బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పై ఈడి పెట్టిన అక్రమ కేసును నిశిస్తూ అంబేద్కర్ చౌరస్తాలో చేసిన ధర్నా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసు విషయంలో కోర్టుకు హాజరడం జరిగిందని నాయకులు ముంజంపల్లి మురళీధర్ తెలిపారు. కోర్టుకు హాజరైన వారిలో బీఆర్ఎస్ నాయకులు బీబీ చారి, మాడ హరీష్ రెడ్డి, ముంజంపల్లి మురళీధర్, కటకం జనార్థన్ తదితరులున్నారు.



8న ఆదివాసీ హక్కులపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-వాజేడు

జనవరి 8న వెంకటాపురం మండల కేంద్రంలో నిర్వహించే ఆదివాసీల హక్కులు, చట్టాలపై జరిగే అవగాహన సదస్సుకు వాజేడు మండలంలో ఉన్న ఆదివాసి యువత తరలి రావాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టీబీఏఎస్ వాజేడు మండల అధ్యక్షులు మద్ద నరసింహులు పిలు పునిచ్చారు. వాజేడు మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. తెలంగాణ భూమిపుత్ర మండల ప్రధాన కార్యదర్శి మడకం గణేష్,ఉపాధ్యక్షులు కోరం సందీప్, కార్యదర్శి పొడెం రాజేష్ గుర్రపు సాయి పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలంలోని చెరుకూరు హర్షిని ప్రయివేట్ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, విచారణ జరిపి చర్యలు తీసుకో వాలని తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం నాయకులు కొర్స వంశీ కోరారు. హర్షిని ప్రైవేట్ పాఠశాల యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర ఫీజులుం ప్రదర్శిస్తున్నారని అన్నారు. కనీస మౌలిక సదుపాయాలు లేవని, అరకొర వసతులతో నడుపుతున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి సదరు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో మహా అన్నదానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని పెద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్ భారతి దంపతులు అయ్యప్ప స్వాములకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొం డయ్య, వైస్ చైర్మన్ ప్రకాష్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, అశోక్ రావు, రాహుల్, చంద్రయ్య, అంజి, ప్రశాంత్ పాల్గొన్నారు.

తాడ్వాయి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా చల్లగొడ శ్రీకాంత్ రెడ్డి (ఆంధ్రజ్యోతి) సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీకాంత్ రెడ్డి చాలా సుదీరంగా మీడియా రంగంలో పనిచేసే బడుగు బలహీన వర్గా లకు ఎనలేని సేవలందించారు. ఆయనను గుర్తించి తాడ్వాయి క్లబ్ అధ్యక్షు నిగా ఎన్నుకున్నందుకు అభినందించారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేవిధంగా, ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరే విధంగా కృషి చే స్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నాయకులు బండారు లక్ష్మయ్య, కోగిల సారయ్య, కోట రమేష్‌గౌడ్, తమ్మల సమ్మయ్యగౌడ్, చింతల దేవేందర్, చింతల సంపత్, బోడ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

ఏటూరునాగారం ఎంఈఓ కొయ్యడ మల్లయ్య

నవతెలంగాణ -ములుగు

ఉపాధ్యాయులు క్రీడల్లో రాణించాలని, విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలని ఏటూరునాగారం మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య అన్నారు. ఎస్టియు మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ టీచర్స్ క్రికెట్ అసోసియేషన్(టిటిసిఏ) ఆధ్వ ర్యంలో నిర్వహించి టీచర్స్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ లో ములుగు జిల్లా ఉపాధ్యాయుల టీం విజేతగా నిలిచిందన్నారు. ఉత్కంఠగా సాగిన ఫైనల్ లో భద్ర ద్రి కొత్తగూడెం జిల్లా పై ములుగు జిల్లా ఐదు వికెట్ల తేడాతో గెలిచి టీచర్స్ ప్రీమియర్ లీగ్ సీజన్-3 ఛాంపియన్‌గా నిలిచిందని అన్నారు. ఏటూరునాగరం మండలం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎటూర్ నాగారం నార్త్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతు రాజశేఖర్‌ని ఎస్టియూ, మండల విద్యాశాఖ అధికారి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంచర్ల టవివీరభద్రం, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు అడప రాజేందర్, జిల్లా నాయకులు ఉపాధ్యాయులు ఉట్నూరి రాంబాబు, గుమ్మల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం

టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు యండి షఫీ

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ప్రభుత్వం నుండి జర్నలిస్ట్ లకు వచ్చే సంక్షేమ ఫలాలను అందించేందుకు కృషి చేస్తానని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షులు యండి షఫీ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం యూనియన్ జిల్లా కమిటీ సమావేశం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల వాసు దేవ్ అధ్యక్షతన జరిగింది. షఫీ అహ్మద్ ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా లోని అన్ని మండల కేంద్రాల్లోని వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇప్పించేందుకు రాష్ట్ర యూనియన్ నాయకుల ఆదేశాల మేరకు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. త్వరలో యూనియన్ రాష్ట్ర నాయకులతోపాటు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సీతక్క సహకారంతో సంబందించిన రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. మండలాల్లోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శ్రమిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే నూతన సంవత్సరంలో స్థానిక వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఉచిత విద్య, వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం షఫీ పలు అంశాలపై యూనియన్ జిల్లా కమిటీ సభ్యులతో చర్చించి యూనియన్‌కి వ్యతిరేకంగా వ్యవహరించిన ఇద్దరిని తొలగించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బేతి సతీష్ యాదవ్, గంపల శివ, దాడుల నియంత్రణ కమిటీ అధ్యక్షులు జాలిగం శ్రీనివాస్, స్టేట్ ఈ సీ మెంబర్ ఎనగందుల కొమరయ్య, యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు జినకల ప్రభాకర్, శ్రీను, చుంచు రమేష్, చింతల దేవేందర్, ముంద్రాతి ప్రతాప్, నిమ్మగడ్డ శ్రీను, ధర్మపురి శ్రీను, జనగం దుర్గారావు, సంపంగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

యునైటెడ్ ఫోరం జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్‌కు ఆర్టిఐ ప్రశ్నంసపత్రం

నవతెలంగాణ-మల్హర్‌రావు



డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ(హెచ్ ఆర్ డి) హైదారాబాద్ లో జరిగిన సమాచార హక్కు చట్టం రాష్ట్ర స్థాయి సెమినార్ కు యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ రెండు రోజుల వర్కుషాప్ కు హాజరై సోమవారం శిక్షణ నిర్వహించిన ప్రతినిధులు సౌమ్య రాణి,శ్రీనివాస్ మాధవ్ లచే ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

ఆవాజ్ ములుగు జిల్లా కార్యదర్శి సయ్యద్ యాసీన్ ఘోరి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా క షి చేస్తానని ఆవాజ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ యాసిన్ ఘోరీ (అంజద్) అన్నారు. సోమవారం మండలంలోని పసర పి ఎస్ ఆర్ గార్డెన్స్‌లో ఆవాజ్ సంఘం ములుగు జిల్లా స్థాయి విస్తృత సమా వేశం ఎండిగఫార్ అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ హాజరై నూతన జిల్లా కమిటీని 18 మందితో ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యదర్శిగా సయ్యద్ యాసిన్ ఘోరి (అంజద్) , సహాయ కార్యదర్శిగా ఎండి గఫార్, ఎండి అబ్దుల్ రహీం ఎండి గఫూర్ జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ అఫ్రోజ్, ఉపాధ్యక్షులుగా ఎండి హాజీ, ఎండి సిరాజుద్దీన్, ఎండి ఇబ్ర హీం, ఎండి దావూద్, కమిటీ సభ్యులుగా ఎస్ కే జానీ, ఎండీ ఇలియాస్, ఎండి సలీం, ఎండి అక్బర్ పాషా, ఎండి సాజిద్ ఖాన్, ఎస్కే నసీమ్, ఎండి ఫిరోజ్, ఎండి అజర్ పాషా, ఎండి సోహెల్, తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

ఎస్ఎఫ్ఐ జెండా విద్యార్థుల అండ

నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నూతన జాతీయ విద్యా విధానం-2020ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కుమ్మరి రాజుకుమార్ హాజరై మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటివరకు విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం విద్యలో మతోన్మాదాన్ని, కాషాయకరణను తీసుకొచ్చి విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని తెలిపారు. ఈ నూతన విద్యా విధానం వలన ప్రైమరీ విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశే మిగులుతోందని అన్నారు. స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రూ.8700 కోట్లు పైచిలుకు పెండింగ్ ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, నూతన విద్యా విధానాన్ని అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జూనియర్ కాలేజ్ కమిటీ సభ్యులు రామ్ చరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి

నవతెలంగాణ-ములుగు



ఎస్ఎఫ్ఐ జెండా విద్యార్థులకు అండ అని, పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీఎల్ రవి అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గేటు ముందు ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జెండాను రవి ఆవిష్కరించి మాట్లాడారు. 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం దేశంలో నెంబర్ 1గా ఉందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అమరవీరుల త్యాగమే నేడు విద్యార్థి సంఘం ప్రతిష్టతో గొప్ప స్థాయిలో ఉందన్నారు. కేరళలో ప్రారంభం అయినా సంఘం నేడు దేశ వ్యాప్తంగా జెండా రెపరెపలాడుతుందన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి స్కాలర్షిప్స్ పెండింగ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి మోరే లక్ష్మణ్, మండల నాయకులు దీగొండ భరత్, ముష్రాఫ్,రాజు కుమార్, సందీప్, నవ్య పూజిత తదితరులు పాల్గొన్నారు.

న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు : ఎస్సై రేఖ అశోక్

నవతెలంగాణ-గణపురం



నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్సై రేఖఅశోక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 31 జనవరి ఫస్ట్ సందర్భంగా మద్యం తాగి న్యూసెన్స్ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు, బైకులు, కార్లను ఇసే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్ల లను కట్టడి చేసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, రోడ్డు భద్రతానిబంధనలు పాటించని వారిపై చర్యలు ఉంటాయన్నారు. 31వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ ప్రజల కు అసౌకర్యం కలిగేలా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరారు. డిజె సౌండ్ సిస్టమ్స్ పెట్టి శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తూ ప్రజల జీవనానికి ఆటంకం కలిగిస్తే కేసులు నమోదు చేసి, వాహ నాలను/ ఎక్విప్మెంట్ ను సీజ్ చేసి జైలుకు పంపిస్తామన్నారు.

నేటి సాయంత్రం నుండే .. : సీఐ రామచంద్రరావు

నవతెలంగాణ-మహదేవపూర్



డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని మహాదేవపూర్ సిఐ రామచంద్రరావు నవ తెలంగాణతో సోమవారం తెలిపారు. పోలీసు వారి సూచనలు పాటించాలని ప్రజలను, యువతను కోరారు. మద్యం దుకాణదారులు, హోటల్ యాజమానులు ప్రభుత్వం అనుమతించిన సమయపాలన పాటించాలని అన్నారు. డిసెంబర్ 31 సాయంత్రం నుండే మహదేవపూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు పెట్టే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డీజే, మైక్‌లకు ఎటువంటి అనుమతి లేదని సీఐ తెలిపారు.

ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చర్యలు : ఎస్సై టీవీఆర్

నవతెలంగాణ-మంగపేట

నూతన సంవత్సర వేడుకల పేర ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై టివిఆర్ సూరి అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 31, నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పోలీస్ శాక ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నట్లు వెల్లడించాడు. తాగి బండ్లు నడిపిన, బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు జరుపుకున్న రోడ్లను బ్లాక్ చేసి ర్యాష్ డ్రైవింగ్ త్రిబుల్ రైడింగ్ వంటి కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వేడుకలు జరుపుకోవాలని ఎస్సై సూరి తెలిపారు.

సంతోషంగా జరుపుకోవాలి : ఎస్ఐ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



న్యూ ఇయర్ వేడుకలు ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ కమలాకర్ మండల ప్రజలకు ముందస్తు నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గంజాయి, డ్రగ్స్ తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా డీజేలు అధిక శబ్దం వచ్చే బాక్సులు వినియోగించరాదని అన్నారు. బ్రీత్ అనలైజర్ తో డ్రంక్ అం డ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకలు అర్ధరాత్రి 12:30 లోపు జరుపుకోవాలని, రోడ్ల పైన కేక్ కటింగ్, న్యూసెన్స్ చేసిన, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. మన సంతోషం ఇతరులకు ఇబ్బంది కరం కాకుండా నూతన సం వత్సర వేడుకలను జరుపుకోవడమే మాకు మండల ప్రజలు ఇచ్చే నూతన సంవత్సర శుభాకాంక్షలుగా పరిగణిస్తామని అన్నారు. ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ జరుగుతాయని ఆశిస్తున్నానని అన్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి



న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆక స్మిక తనిఖీల తోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు : సీఐ మల్లేష్ యాదవ్

నవతెలంగాణ-చిట్యాల



నూతన సంవత్సర వేడుకలలో భాగంగా చిట్యాల సర్కిల్ పరిధిలోని గ్రామా లలో శాంతి భద్రతలకు భంగం కలిగించిన డీజే లు రోడ్లపై రాష్ డ్రైవింగ్ పాల్ప డ్డ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్ని శాంతియుతంగా జరుపుకోవాలని ప్రజలకు భంగం కలిగించే విధంగా రోడ్లపై కేకులు కట్ చేయడం లాంటివి చేయొద్దన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం మద్యం తాగి వాహ నాలు నడిపి పట్టుబడిన వారిపై చర్య తీసుకుని జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని ప్రజలు శాంతియుతంగా తమ తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా ఇబ్బంది తలెత్తితే వందకు డయల్ 100కు కాల్ చేయాలని చూపించారు. నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా గస్తీ నిర్వహించే పోలీసులకు సహకరించి వారి సూచనలు పాటించాలని సిఐ తెలిపారు.

నేడు ఎలికేశ్వరంలో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం గ్రామంలో నేడు మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ ప్రలాద్ రాథోడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని, గ్రామ ప్రజలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పోలీసుల ఆధ్వర్యంలో నాక బంది

నవతెలంగా- మహదేవపూర్



మహదేవపూర్ బస్టాండ్ జంక్షన్ లో సోమవారం కాలేశ్వరం ఎస్సై చక్రపాణి గారితో కలిసి మహదేవ్పూర్ ఎస్సై కె పవన్ కుమార్ నాకాబంది నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా వాహనాలను తనిఖీ చేసి సరియైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఈ తనిఖీలో సివిల్ మరియు టి జి ఎస్ పి సిబ్బంది పాల్గొన్నారు.

రెండు రోజుల పాటు ఆర్టీఐ వర్క్ షాప్

నవతెలంగాణ-మల్హర్‌రావు



హైదరాబాద్‌లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం రాష్ట్రస్థాయి సెమినార్ వర్క్ షాప్ లో ఆర్టీఐ అంశం పై మొదటి రోజున రాష్ట్రస్థాయి వివిధ శాఖల అధికారులతో ఆర్టీఐ యాక్టివ్ పాల్గొన్న వివిధ అంశాలపై సీనియర్ ఫ్యాక్లచే అవగాహన కల్పించిన అనంతరం డాక్టర్ చిన్నారెడ్డి మానవ అభివద్ధి%తీ% వనరుల సంస్థ ముఖ్య కార్యదర్శి మరియు డైరెక్టర్ శశాంత్ గోయల్ (ఐఏఎస్) తో గ్రూప్ ఫోటో సెషన్ లో పాల్గొన్న సెమినార్ ఆహ్వానితులతో ,శ్రీనివాస్ ,సౌమ్య రాణి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమాచార హక్కు చట్టం ఆర్టీఐ నేత, చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, జగిత్యాల,జిల్లా ఆర్టీఐ కార్యకర్త, బాలక ష? హనుమకొండ జిల్లా బండి కాళిదాస్,తదితరులు పాల్గొన్నారు

పింఛన్ల కోసం ఎదురుచూపులు

పోస్టల్ అధికారుల నిర్లక్ష్యం...?

పడిగాపులు కాస్తున్న వృద్ధులు, వికలాంగులు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని గణపురం, సీతారాంపురం, కొండాపురం అప్పయ్యపల్లి, ధర్మరావుపేట, నగరంపల్లి, బుద్ధారం, బసవరాజుపల్లి, పరుశురాంపల్లి, గ్రామాల ప్రజలు పింఛన్ల పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారు. వృద్ధులు. వికలాంగులు వితంతువులు రోడ్ల వెంట గుంపులు గుంపులుగా ఉండి పింఛన్ల కోసం పడిగాపులు కాస్తున్నారు. పోస్టల్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా పింఛన్ల పంపిణీ ఆలస్యం కావడంతో పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం పింఛన్ల పంపిణీ ఆలస్యం చేసి ప్రతినెల 20 నుండి 25వ తారీకు వరకు పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారుల అకౌంట్‌లో వేస్తారు. పోస్టల్ శాఖ అధికారులు నిర్లక్ష్యం మూలంగా ఈనెల 30వ తారీకు వరకు కూడా పింఛన్లు పంపిణీ కాలేదు. మరో రెండు మూడు రోజులు పట్టే అవకాశం ఉందని తెలుస్తుంది. పింఛన్లు ఇచ్చే మిషన్ ఒకేసారి మూడు రిపేర్ కు వచ్చినట్లు తెలిసింది. వాటి రిపేరు అయిన తర్వాతే పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిసింది. ప్రతి నెల 25వ తారీకు నుండి వ ద్ధులు వికలాంగులు వితంతువులు. పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు కాస్తుంటారు. దీనికి తోడు పింఛన్ ఆలస్యం కావడంతో వ ద్ధులు అందరూ ఓ చోట కూర్చుండి పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. మిషన్లు రిపేర్ ఉన్నాయో లేదో ముందే పోస్టల్ అధికారులు తెలుసుకుంటే ఈ సమస్య రాదు. పోస్టల్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఇలాంటి సంఘటన జరుగుతున్నాయని వ ద్ధులు పోస్టల్ అధికారులపై మండిపడుతున్నారు.

ఐటీడీఏ పాఠశాలల విధ్వంసానికి కుట్ర

ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక నాయకుల ఆవేదన

నవతెలంగాణ-వెంకటాపురం



ఏజన్సీలో ఆదివాసీలకు విద్య అందకుండా పోతుందని, ఏటూరునాగారం ఐటీడీఏ పరిధి గిరిజన పాఠశాల్లో ఉపాధ్యాయులు లేకుండా చేసి, ఆ పాఠశాలలను ఎత్తివేసే కుట్ర చేస్తుందని ఆదివాసీ ఐక్యవేదిక నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం మండల కేంద్రంలోని అటవీ శాఖ విశ్రాంతి భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆదివాసీ సంఘాల నాయకులు ఉయిక శంకర్, పూనెం సాయి, కొర్స నర్సింహా మూర్తి మాట్లాడారు. ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలో ఉపాధ్యాయులు లేక 29 గిరిజన పాఠశాలలు మూతపడే పరిస్థితి నెలకొందన్నారు. గిరిజన మంత్రి సొంత జిల్లాలో గిరిజనులకు విద్య అందే పరిస్థితి లేదన్నారు. గిరిజన విద్యపై మంత్రి దృష్టి సారించాలని కోరారు. వెంకటాపురం మండలం ముత్తారం, కలిపాక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక మూత పడ్డాయని, పలుమార్లు ఉపాధ్యాయులను నియమించాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదన్నారు. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో గిరిజన విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారని, కానీ ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలో గిరిజనుల పాఠశాలలు మూసివేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 317 జీఓ ద్వారా వచ్చిన ఉపాధ్యాయుల కారణంగా ఏజెన్సీ విద్య మరింత పతనావస్థకు చేరువయిందన్నారు. ఆంగ్ల విద్య పేరుతో ఉన్న విద్య లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. గిరిజనులకు మెరుగైన విద్య కోసం ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఐటీడీఏను వేలమందితో ముట్టడిస్తామని హెచ్చరించారు. జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ఏఎస్ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్ పాల్గొన్నారు.

కోతుల బెడద నుండి ప్రజల్ని కాపాడాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ- గోవిందరావుపేట

కోతుల బెడద నుండి మండల ప్రజలను కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పస్రా గ్రామంలో కోతుల దాడిలో గాయపడిన పయనం సీతారామరాజు ఎల్లావుల సతీష్ లను పరామర్శించి ఆయన మాట్లాడారు. గ్రామంలో కోతుల దాడులు రోజురోజుకు పెరిగి పోతున్నాయని, గ్రామపంచాయతీ చొరవ తీసుకుని కోతలను పట్టించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్రామంలో అనేకమంది కోతుల బారిన పడి తీవ్ర గాయాల పాలవుతున్నారని, ఇండ్లలో వస్తువులకు భద్రత లేకుండా పోయిందని తెలిపారు. ఈ విషయంలో ఫారెస్ట్ జంతు సంరక్షణ విభాగం జోక్యం చేసుకొని కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన చేస్తామని తెలిపారు. వన్యప్రాణి సంరక్షణ అని గొప్పలు చెప్పుకుంటున్న అటవీ అధికారులు అడవులలో జాతీయ రహదారి వెంట ప్రతినిత్యం పదుల సంఖ్యలో కోతులు ప్రమాదానికి గురి అయి చనిపోతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గ్రామాలలో తిరుగుతున్న కోతులు వన్యప్రాణుల పరిధిలోకి రావా అని అన్నారు. ఈ విషయంలో తాము చేస్తానని సంప్రదించి వ్యాజ్యం దాఖలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు ముమ్మడి ఉపేంద్ర చారి, మంచాల కవిత, అభ్యుదయ కాలనీశాఖ కార్యదర్శి జిట్ట బోయిన రమేష్ , మంచోజు బ్రహ్మచారి, పల్లపు రాజు ఐద్వా జిల్లా కార్యదర్శి కారం రజిత, రామగిరి బ్రహ్మం, పొదిల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

సమ్మెకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి సంఘీభావం

నవతెలంగాణ- ములుగు



సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి సోమవారం సంఘీభావం తెలిపారు. 21 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని చేస్తున్న దీక్షపై ఇప్పటివరకు సిఎం గాని, మంత్రులు కానీ స్పందించి, చర్చలకు పిలవకపోవరం దారుణమని రాకేష్ రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అవ్వగానే రేవంత్ రెడ్డి విస్మరించారన్నారు.చాయ్ తాగేంత సమయంలో సమస్యను పరిష్కారం చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీని గుర్తు చెయ్యడానికి, చాయ్‌కి కావల్సిన చాయపత్తా, చెక్కర, పాలను రేవంత్ రెడ్డికి కొరియర్ ద్వారా పంపాల్సిందిగా పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ హయాలంలో ఆశవర్కర్లకు, అంగన్వాడీ ఉద్యోగులకు, గ్రామ పంచాయితీ సిబ్బందికి, మున్సిపల్ కార్మికులకు, సర్వశిక్షా ఉద్యోగులకు, ఆర్పిలకు, హోం గార్డ్‌లకు జీతాలు పెంచారని అన్నారు. కానీ, మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి నట్టేట ముంచిందని విమర్శించారన్నారు.మీ పోరాటానికి మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న, పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోకిల మహేష్, మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, అన్న తిరుపతి , సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి స్పందన.. 50 దరఖాస్తుల స్వీకరణ

అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు

నవతెలంగాణ- ములుగు

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు వారంలోగా పరిష్కారం కావాలని అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 50 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను వెంటనే పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు రాగా రెవిన్యూ శాఖలో 13, గ హ నిర్మాణ శాఖకు 07, పెన్షన్లు 03, జిల్లా ఉపాధి కల్పన అధికారి 03, ఇతరములు 24 దరఖాస్తులు వచ్చినవని వారు తెలిపారు. ప్రజావాణి కి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.



విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

తుంగతుర్తి రామాచారి సంఘం నూతన అధ్యక్షులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పసర గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని సంఘం నూతన అధ్యక్షులు తుంగతుర్తి రామాచారి అన్నారు. సోమవారం పస్రా గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ కమిటీ సమావేశం రుద్రోజు సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు చర్చకు వచ్చాయి వాటి పరిష్కారం కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్త తంగా చర్చించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. విశ్వ బ్రాహ్మణ సంఘం పసర గ్రామ కమిటీ నూతన అధ్యక్షులు గా తుంగతుర్తి రామాచారి, ఉపాధ్యక్షులుగా సలేంద్ర సురేష్, ప్రధాన కార్యదర్శి బత్తోజు బ్రహ్మచారి సహాయ కార్యదర్శి చింతోజు శ్రీనివాసచారి కోశాధికారి సిరిపెల్లి శ్రీనివాసచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో సంఘం అధ్యక్షునిగా బాధ్యతాయుతంగా వ్యవహరించిన సత్యనారాయణ ను సంఘం ఘనంగా సన్మానించింది. కాగా సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రామా చారి అందరికీ పేరుపేరునా క తజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెగ్గోజు రవీంద్ర చారి, పబ్బోజు రాములు, శ్రీరామోజు చిదంబరా చారి, గాజోజు వెంకటాచారి, రామగిరి బ్రహ్మచారి, శ్రీనివాస్ సంతోష్ వెంకన్న పాల్గొన్నారు.

బోనస్ వెంటనే చెల్లించాలి : తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ-మహదేవపూర్

రైతులు అమ్ముకున్న వడ్లకు వెంటనే బోనస్ చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాదారం మల్లయ్య డిమాండ్ చేశారు. మహాముత్తారం మండల కేంద్రంలో సోమ వారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు సన్నాలు, దొడ్డు వ డ్లకు బోనస్ క్వింటాల్‌కు రూ.500 చెల్లిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చినాక సన్నాలకు మాత్రమే బోనస్ చెల్లిస్తామనడం రైతులను మోసం చేయడమే అన్నారు. రైతుల ఖాతాలలో బోనస్ జమ కాకుండా నిర్లక్ష్యానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. మాజీ జె డ్పీటిసి మండల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, మాజీ ఎంపీటీసీ శ్రీపతి సురేష్, పాలకుర్తి తిరుపతి, వేల్పుల అర్జయ, వేల్పుల ప్రభాకర్, పుట్టల పోచయ్య తదితరులు ఉన్నారు.



జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు

టార్గెట్ పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి

జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు టార్గెట్ పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ఉపాది హామీ , స్వచ్ భారత్ మిషన్, చేయూత పించన్లపై జిల్లా అధికారులతో సి.ఇ.ఓ, డి.ఆర్.డి.ఓ., డి.పి.ఓ. డి.పి.ఆర్.ఇ., డి.ఇ , ఎ.ఇ.,ల సమక్షంలో అన్ని మండలాల ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓ.లు. ఏ.పి.ఓ.లు, మరియు ఇ.సి., లతో సమీక్ష నిర్వహించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి మేన శ్రీను తెలిపారు. ఈ సందర్భముగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ ఈ సమావేశములో ఉపాధి హామీ పదకము ద్వారా ఆర్థిక సం. 2024-25 ముగింపు వరకు టార్గెట్ ఇచ్చిన మొత్తం పని దినాలు (2,44,600)లను ఉపాధి హామీ కూలీలకు కల్పించాలని అన్నారు. వర్క్స్ ప్లాన్ మార్చి-2025కి ఇచ్చిన (1,372) ఎం.సి.సి., (48) డి.సి.సి. పనులు, మొత్తం (1,420) ప్రారంబించి పూర్తి చేయాలని ఆదేశించినారు.మహిళా శక్తి ఉపాది భరోసా క్రింద పశువుల పాకలు, అజోల పిట్ల నిర్మాణము వర్మి కంపోస్ట్ పిట్ల నిర్మాణము, కోళ్ళ పారాలు (1000 కోళ్ళు కల్గినవి),ఎస్.సి., ఎస్.టి., లకు చెందిన భూముల అభివద్ధి చేయాలి.పొలం బాటల క్రింది (60) కిలో మీటర్లు వ్యవసాయ భూముల వద్దకు వెళ్ళడానికి మొరం రోడ్లు, కల్వర్టుల నిర్మాణము చేపట్టాలని అన్నారు. పండ్ల తోటల పెంపకము, వనమహోత్సవములో భాగముగా (114) ఎకరాలలో పెంచాలని, జల నిధి (జల సంచ్యాన్ జన భాగీ దారి) గల్లీ కంట్రోల్ పనులు చెక్ డ్యాం లు ఫారము పాండ్స్, ఊట కుంటలు, నీటి సంరక్షణ పనులు, వ్యవసాయ బావుల నిర్మాణము పూర్తీ చేయాలని సూచించారు.గ్రామీణ పారిశుద్యములో భాగంగా ఇంకుడు గుంతలు నిర్మాణము ప్రారంభించి పూర్తీ చేయాలని ఆదేశించినారు.ఎం.పి.డి.ఓ..లు తమ మండలములో గల నర్సరీని విధిగా పర్యవేక్షించి 100 శాతం మొక్కలు పెరిగే విధంగా చూడాలని ఆదేశించినారు. గత 3 సం.లలో నాటిన ప్లాంటేషన్ల వాచ్, వార్డ్, ట్యాంకర్ పెమెంట్లు ఇవ్వాలని ఆదేశించినారు.డి.పి.ఆర్.ఇ.ని ఉపాధి హామీ ద్వారా కేటాయించిన 10.35కోట్లను (14) గ్రామ పంచాయితీల నిర్మాణము, (10)అంగన్ వాడీల నిర్మాణము, 12 కి. మీ.ల రోడ్డు నిర్మాణము ప్రారంభించి 31-మార్చ్-2025 వరకు పూర్తీ చేయాలని కోరినారు.చేయూత (ఆసరా) పింఛన్లు పోస్టు ఆఫీసు నుండి పంచాయితీ కార్యదర్శి బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా పంపిణీ కాబడుచున్న పించన్ దారులు 5 శాతం కంటే మించకూడదని తెలిపినారు. ప్రతి నెల వద్ధాప్య పించన్లు తీసుకుంటూ మరణించిన వారి వివరాలు చేయూత పించన్ల వెబ్సైట్ నందు డెత్ అప్డేట్ చేసి వారి యొక్క స్పౌస్ వివరాలు పించన్ గూర్చి ప్రతిపాదనలు పంపాలని తెలియచేసినారు. రీ-వెరిఫికేషన్, పెండింగ్ గ్రీవెన్సు, కొత్త అప్లికేషన్లు, ఈ-కె వైసీ క్లియరెన్స్ పూర్తి చేయాలని ఆదేశించినారు.



ఘనంగా పెన్షనర్స్డే

నవతెలంగాణ నయీంనగర్

తెలంగాణా ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా పెన్షనర్స్ డే పక్షోత్సవాలలో భాగంగా సోమవారం రాంనగర్ యూనిట్ పెన్షనర్స్ డే సెయింట్ పీటర్స్ హైస్కూలులో జన్నపురెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎ.శ్రీనివాసకుమార్ ముఖ్య అతిథిగా హాజరై, డిఎస్ నకారా చిత్రపటానికి పూలమాల వేసి , ఆయన సేవలను స్మరించుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ పెన్షనర్లు లైఫ్ సర్టిఫికేట్ యివ్వడానికి మార్చి 31 వరకు గడువు వుందని, మీ మొబైల్ లోని మీ సేవ యాప్ ద్వారా పంపవచ్చునని, సెల్ ఆధార్ తో లింక్ లేనివారివి సంఘప్రతినిధులు లింక్ చేయించాలని, ఆదాయపు పన్ను అందరికీ వుంటుందని, 75 సంవత్సరాలు దాటిన పెన్షనర్ల ఐ టి ఆర్, ఈ ఫైలింగ్ బ్యాంకులు చేయాలని కాని చేయడం లేదన్నారు. 11 ఏళ్ల 3 నెలలు దాటిన పెన్షనర్లకు నెల పూర్తిగా కాకుండా కొద్ది రోజులు వుంటే ఆ నెలకు ఫ్రాక్షన్ కట్ అవుతుందని పెన్షనర్లు గాబరా పడవద్దని అన్నారు.

జిల్లా గౌరవ సలహాదారు ఎస్ రామనర్సింహా చార్యులు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చేర్చిన పెన్షనర్ల డిమాండ్లను నూతన సంవత్సర కానుకగా పరిష్కరించాలని అన్నారు. తూపురాణి సీతారాం మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని 1982 డిసెంబర్ 17 సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పాలకులు నిర్వీర్యం చేసారని, 1995 లో పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులకు, 1998 లో కోల్ మైన్స్ ఉద్యోగులకు పెన్షన్ స్థానంలో కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం తీసుకొచ్చారని, 2023 లో పి ఎఫ్ ఆర్ డి ఏ బిల్లు ద్వారా 2004 జనవరి 1నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు కూడా కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం తీసుకొచ్చారని అన్నారు. ఈ సందర్భంగా టాప్రా 2025 డైరీని, 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. 75 సంవత్సరాలు నిండిన పెన్షనర్లను, రాష్ట్ర సంఘ భవనానికి భూ విరాళం యిచ్చిన 35 మంది పెన్షనర్లను శాలువా కప్పి మేమేంటోతో సన్మానించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రెజరీ అధికారులైన ఎండి అన్వర్ హుస్సేన్ , వై. శ్రీనివాసరెడ్డి, పెండ్యాల బ్రహ్మయ్య, నారాయణగిరి వీరన్న, ఎ.విద్యాదేవి ,ఎంఎ రహీం, ఎస్ సదానంద్, గూడూరు రాజేందర్,కె. నర్సింహారెడ్డి, కె. జ్యోతిరాణి, కుసుమకుమారి, ఉషారాణి లతో పాటు తదితరులు పాల్గొన్నారు

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

నవతెలంగాణ-దామెర

పాత సంవత్సరానికి గుడ్ బై చెప్పి.. కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు నగర ప్రజానీకం సిద్ధమైనందున టూ వీలర్, ఆటో-రిక్షా, ఫోర్ వీలర్ డ్రైవర్లు తప్పనిసరిగా డాక్యుమెంట్స్ ని అందుబాటులో ఉంచుకొని నిబంధనలకు లోబడి వాహనాలను నడపాలని దామెర ఎస్సై కొంక అశోక్ అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్లు, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్లెస్ రైడింగ్ చేసేవారిని ప్రత్యేక కెమెరాల ద్వారా గుర్తిస్తామన్నారు. అయితే కొత్త సంవత్సరం వేడుకల వేళ సంయమనం అవసరమని, హద్దుమీరితే ఇబ్బందులు పడాల్సి ఉంటుందని, కొత్త సంవత్సరం సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తులకు జరిమానా విధించాల్సి ఉంటుందని అన్నారు. డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్ పిల్లలకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతిలో ఉందని తెలిపారు. యువత బయటకు రాకుండా కుటుంబ సభ్యులతో వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.

న్యూఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

సీఐ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-ధర్మసాగర్

శాంతియుత వాతావరణంలో సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మండల ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ మండల పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ సోమవారం ప్రకటన విడుదల చేసారు.డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని సూచించారు. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నత్యాలకు అనుమతి లేదని ఆరోపించారు.

అన్నం పరబ్రహ్మా స్వరూపం

శ్రీ మహాదేవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా

నవతెలంగాణ-లింగాలఘనపురం



అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని శ్రీ మహాదేవ స్వామి దేవాలయం కమిటీ చేర్మెన్ కూరెళ్ల ఉపేందర్ రేణుక దంపతులు అన్నారు. సోమవారం అమావాస్య సందర్భంగా మండల కేంద్రంలోని మహాదేవ స్వామి ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు అర్చన నిర్వహించారు అనంతరం దుకిరే బుచ్చి రాములు శాంతమ్మ జ్ఞాపకార్థం వారి మనుమడు దూకిరే మహేందర్ యమునా దంపతులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...పేదల ఆకలి తీర్చినందుకు దాతల సహకారంతో అన్నదానం ప్రతినెల అమావాస్య రోజున ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ, సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి, అంబటి బాలరాజు, పోకల పోషనాథం, పోకల హరిప్రసాద్ గుప్తా, వినయ్కుమార్ గుప్తా,లగిశెట్టి లింగయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదాలతో విషాదాన్ని మిగిల్చిన 2024

8 రోడ్డు ప్రమాదాలు 11 మంది మతి
బస్సును లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు మతి
వావిలాల మూలమలుపు వద్ద మూడు ప్రమాదాలు
ప్రమాదాలను నివారించేందుకు అప్రమత్తమైన పోలీసులు

నవతెలంగాణ-పాలకుర్తి

2024 ఆంగ్ల సంవత్సరం రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. 2024 సంవత్సరం సవ్యంగా కొనసాగాలని ప్రజలు కోరుకున్నప్పటికీ రోడ్డు ప్రమాదాలతో విషాదాన్ని నింపింది. భార్యాభర్తల మధ్య గొడవతో ఏకంగా ఓ యువకుడు పోలీస్ స్టేషన్ లోనే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. 400 డ్రంకెన్ డ్రైవ్ కేసులు పెరగడం, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు 600కు పైన ఫైన్లు వేయడం 2024 సంవత్సరానికి దక్కింది. డిసెంబర్ 31 న 2023 కు వీడ్కోలు పలుకుతూ 2024 కు స్వాగతం పలికిన ప్రజలకు 2024 చేదు అనుభవాన్ని మిగిల్చింది. భూతగాదాలు, వరుస ఘటనలకు నిలయంగా మారింది. 2024 సెప్టెంబర్ నెల మొదలుకొని డిసెంబర్ నెల వరకు అన్ని విషాదాలే మిగిలాయి. మండలంలోని వావిలాల గ్రామ శివారులో గల రైస్ మిల్, సబ్ స్టేషన్ సమీపంలో గల మూలమలుపు వద్ద సెప్టెంబర్ మూడున 8 గంటలకు తొర్రూరుకు వెళ్ళుచున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మతి చెందడం ఆయా కుటుంబాల్లో 2024 విషాదాన్ని మిగిల్చింది. సెప్టెంబర్ 28న పశువుల లోడుతో వెళుతున్న డిసిఎం వావిలాల శివారులో గల మూలమలుపు వద్ద బోల్తాపడడంతో 13 పశువులు మత్యువాత పడ్డాయి. భార్యాభర్తల మధ్య గొడవలతో మధ్యవర్తులు కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని పాలకుర్తి మండలంలోని కొండాపురం శివారు మేకల తండాకు చెందిన లాకావ్ శ్రీనివాస్ అక్టోబర్ 18న పోలీస్ స్టేషన్ లోనే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. చికిత్స పొందుతూ వరంగల్ ఎంజీఎం లో మతి చెందాడు. దీంతో శ్రీనివాస్ మతి రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బంధువులు, తండావాసులు, ప్రజా సంఘాల నాయకులు పాలకుర్తి పోలీస్ స్టేషన్ను ముట్టడించేందుకు యత్నించి,







నిరసనలు తెలపడంతో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి నివారణ చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో ఎస్సై సాయి ప్రసన్న కుమార్ ను బదిలీ చేశారు. అక్టోబర్ 25న వావిలాల గ్రామ శివారులో గల మూలమలుపు వద్ద అతివేగంగా డ్రైవర్ల అజాగ్రత్త వల్ల ఎదురెదురుగా వస్తున్న కారు టాటా ఏస్ ఢీకొనడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. తొర్రూరు నుండి ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వస్తుండగా నారబోయిన గూడెం మూలమలుపు వద్ద చెట్టుకు ఢీకొని ఒక యువకుడు మతి చెందాడు. 2024లో మొత్తం ఎనిమిది రోడ్డు ప్రమాదాలు జరగడంతో 11 మంది మతి చెందారు. మండలంలో వల్మీడీ మల్లంపల్లి గ్రామాల మధ్య విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మత్తులు చేస్తుండగా మండలంలోని తీగారం గ్రామానికి చెందిన పరుశరాములు విద్యుత్ దగాదానికి గురై మతి చెందాడు. 30 కిలోల గంజాయిని సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని అక్టోబర్ 29న పాలకుర్తి కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాల సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. వావిలాల గ్రామానికి చెందిన సాయికుమార్ పాలకుర్తిలో డిసెంబర్ 18న చోరీకి పాల్పడి 13 తులాల బంగారం, 40 తులాల వెండిని దొంగిలించడంతో పోలీసులు చాకచక్యంగా దొంగను పట్టుకొని బంగారం, వెండిని బాధితురాలికి అందజేశారు. ఒంటరి మహిళలను టార్గెట్ గా చేసుకున్న దొంగలు చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డారు. ట్రాన్స్ఫార్మర్లను దొంగిలించారు. సైబర్ నేరాలు పెరిగాయి. సైబర్ నేరగాళ్ల మోసాలకు మండలంలోని పలువురు మోసపోయారు. సుమారు నాలుగు లక్షల రూపాయలను సైబర్ నేరగాళ్లు కాజేశారు. మండలంలోని మైలారం గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తి ఉరి వేసుకుని మతి చెందాడు. మూల మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 400 మంది పై కేసులు నమోదు కాగా, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు 600 వాహనదారులతో అపరాధ రుసుము చెల్లించారు. 8 రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం వావిలాలలోనే జరగడం 2024 ను మరువలేనిది. పాలకుర్తిలో చోరీకి పాల్పడిన వ్యక్తి వావిలాల గ్రామానికి చెందిన వాడే.

నేరాలను నివారించేందుకు చర్యలు : ఎస్సై దూలం పవన్ కుమార్

నేరాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టుచున్నామని పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2024లో రోడ్డు ప్రమాదాలతో 11 మంది మతి చెందారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు పునరావతం కాకుండా చర్యలు చేపడతామన్నారు. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. నూతన సంవత్సర వేడుకలకు యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో యువత మద్యం మత్తులో ఊగిపోతుందని, దీంతో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రమాదం ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. డిసెంబర్ 31న తనిఖీలను ముమ్మరం చేస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులను వదలబోమని హెచ్చరించారు.

కనుమరుగవుతున్న ఏపీజీవీబీ

రూపాంతరం చెందుతున్న టీజీపి
927 బ్రాంచీలతో తెలంగాణ ప్రజలకు సేవలు
జనవరి ఒకటి నుండి టీజీబీగా లావాదేవీలు ప్రారంభం

నవతెలంగాణ-పాలకుర్తి

18 సంవత్సరాలుగా ఏపీజీవీబీ అందిస్తున్న బ్యాంకు సేవలు డిసెంబర్ 31 తో కనుమరుగవుతున్నాయి. 2025 జనవరి 1 నుండి టీజీబీగా గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకు సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేసింది. టీజీబీగా సేవలందించేందుకు ఏపీజీవీబీ సేవలను ఈనెల 28 నుండి 31 వరకు లావాదేవీలను నిలిపివేశాయి తెలంగాణ గ్రామీణ బ్యాంకు రూపాంతరం చెందుతున్న టీజీబీ రాష్ట్రంలో 927 బ్రాంచీలతో అతిపెద్ద బ్యాంకుగా ప్రజలకు సేవలు అందించేందుకు భారత ప్రభుత్వం ఆర్థిక సేవలను అమలులోకి తీసుకువచ్చింది. కమర్షియల్ బ్యాంకుల తరహాలో 1976లో గ్రామీణ బ్యాంకులన్నింటిని విలీనం చేసి జిల్లాకు ఒక బ్యాంకును అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వరంగల్, నల్లగొండ, సంగారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాల్లో ఆయా ప్రాంతాల పేరుతో గ్రామీణ బ్యాంకులుగా ప్రజలకు సేవలందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకు గా ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని దక్కన్ గ్రామీణ బ్యాంకులుగా 2006లో ఎస్బిహెచ్ ఆధీనంలో ఉన్నాయి. దక్కన్ గ్రామీణ బ్యాంకులుగా ప్రజలకు సేవలు అందిస్తున్న అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని బ్యాంకులను 2014లోనే టీజీబీగా మార్చారు. 2017లో ఎస్బిహెచ్ లను ఎస్బిఐలోకి విలీనం చేశారు. 2006 ఏప్రిల్ 1న



ఏపీజీవిబీలుగా గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల మధ్య రెండు డివిజన్ లు ఉండడంతో వాటిని విడదీసేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించి 10 ఏళ్ల కాలంలో పూర్తి చేసింది. ఒక రాష్ట్రానికి ఒకే పేరుతో బ్యాంకు సేవలు అందించాలని భారత ప్రభుత్వ ఆర్థిక సేవల శాఖ 2025 జనవరి ఒకటి నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకులుగా సేవలందించేందుకు సర్వం సిద్ధం చేసింది. ఏపీజీవీబీలుగా సేవలందించిన వాటి స్థానంలో టీజీబీలుగా ప్రజలకు బ్యాంకు సేవలు అందించేందుకు కేంద్రం చర్యలు చేపట్టడంతో కేవలం ఐఎఫ్ఎస్సి కోడ్ మాత్రమే మారుతుందని, టీజీపీ నిబంధనల ప్రకారం ఖాతాదారులకు బ్యాంకు సేవలు ఏపీజీవీబీ తరహాలో అందించేందుకు కసరత్తులు ముమ్మరం చేశారు. రాష్ట్రంలో సుమారు 70 వేల కోట్ల వ్యాపారంతో 2025లో 927 బ్రాంచీలతో తెలంగాణలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అదిస్తారని పాలకుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సమీరా కుమార్ సోమవారం తెలిపారు. ఖాతాదారులందరికి జనవరి 1 నుండి లావాదేవీల సేవలందిస్తామన్నారు.



ప్రతి ఒక్కరూ సమానత్వంతో మెలగాలి

తహసిల్దార్ సత్యనారాయణ

నవతెలంగాణ-శాయంపేట

ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా సమానత్వంతో మెలగాలని తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలోని దళిత కాలనీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా తహసీల్దారు సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు అధికారుల దష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేష్, ఎన్పీడీసీఎల్ ఏఈ చందూలాల్, ఏపీఎం శ్రీధర్ రెడ్డి, ఆర్ ఐ రమేష్, సీసీ కేదారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : కుల వివక్షత సరికాదని తాసిల్దార్ జగత్ సింగ్ అన్నారు. సోమవారం మండలంలోని బావుపేట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఆయన మాట్లాడుతూ, కుల వివక్షత ప్రజల్లో ఉండకూడదని తెలిపారు . అలాగని కులాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయకూడదని హితవు పలికారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సదానందం ఉన్నారు.

దామెర : మండలంలోని ఓగులాపూర్ గ్రామంలో సోమవారము పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామెర ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల కు భంగం కలిగించకుండా ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. చట్టాల గురించి ప్రతి పౌరుడు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రంగాచారి, ఆర్ ఐ భాస్కర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి. సోమవారం ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి సునీల్ కుమార్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ దళితుల పట్ల ఇతరులు వివక్షత చూపితే నేరమవుతుందని చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ మాట్లాడుతూ దళితులపై రోజు రోజుకు దాడులు, దౌర్జన్యాలు, కుల వివక్షత పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ ఎస్సీ ఎస్టీ కేసులలో నిందితులకు పోలీస్ స్టేషన్ లో బెయిలు ఇవ్వవద్దని పోలీస్ అధికారులను కోరారు. నాగయ్య పల్లి లో ఎస్సీల స్మశాన వాటిక ను రికార్డులో నమోదు చేసి అభివద్ధి పరచాలని, దళితులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతుందని దీనిని నిర్మూలించడానికి అవగాహన కార్యక్రమాలు కల జాతర ప్రోగ్రాములు నిర్వహించాలని మాదాసి సురేష్ ఆధ్వర్యంలో తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనక అశోక్,గిన్నారపు భాస్కర్,మాదాసి శ్రీనివాస్, మాదాసి రాజు, నేరెళ్ల రమణారెడ్డి,నేరెళ్ల రాజు, పోగుల ప్రశాంత్, కారోబార్ మాదాసి రాజు,ఫీల్డ్ అసిస్టెంట్ మాదాసి ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

హసన్పర్తి : భరత రాజ్యాంగంపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని హసన్ పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్ అన్నారు.సోమవారం హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫాజీల్ ఆద్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహాసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ దళితులు తమ సమస్యలను మా దష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు.గ్రామంలో బాల కార్మికులు,వెట్టి చాకిరి ఉందాఅని,దళిత వాడలలో కరెంటు, మంచినీటి,డ్రైనేజి సమస్య ఉన్నదా అని అదే విధంగా జోగిని, భానమతి గురించి సమావేశంలో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాల కొసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి పథకాలను అందించాలని కోరారు.దళితులను ఇతర కులాల వారు సమానంగా చూడాలని కులవివక్షత చూపుతే చట్ట రీత్యా నేరమన్నారు. మనషులందరూ సమానమేనని ఆ దిశగా అందరూ అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఫాజిల్, గ్రామ మాజీ సర్పంచులు కాందారి బాగ్యలక్ష్మి,చిర్ర సుమలత,కష్ణమూర్తి, విజయ్ కుమార్, దళిత వాధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల రవిందర్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, బుర్ర రంజీత్, చిట్యాల బాలరాజు, బాలచందర్, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కత్తి గట్టు భూమిపై దళితులకు హక్కులు కల్పించాలి

నవతెలంగాణ-హసన్పర్తి

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన దళితులకు సంబంధించిన కత్తి గట్టు అసైన్డ్ భూమిపై సర్వ హక్కులు కల్పించాలని దళితులు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్యకు వినతి పత్రం సమర్పించారు. గత మూడున్నర దశాబ్దాల క్రితం ఆగస్టు 21, 1985 వ సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భీమారం గ్రామంలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన సుమారు 82 కుటుంబాలకు కత్తి గట్టు ప్రాంతంలోని సర్వే నంబర్స్ 340, 354, 340/66, లో గల 70 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని అర్హులైన వారి అందరికీ ఒక్కొక్క కుటుంబానికి 15 గుంటల చొప్పున ఇవ్వడం జరిగిందని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ పుస్తకాలు, శాశ్వత యాజమాన్య పత్రాలు ఇవ్వడం జరిగిందని,ఈ భూమి యొక్క పహానిలలో వీరి పేర్లు కలిగి ఉన్నారు. ఇట్టి భూమిపై అప్పటినుండి ఈ కుటుంబాల వారు యాజమాన్య హక్కులను కలిగి వర్షాకాలం పంటలు పండించుకున్నామని తెలిపారు.ఈ భూమిలో నుండి కొందరు ఆడపడుచులకు పసుపు కుంకుమల కింద భూమి రాసి ఇవ్వడం జరిగిందని,2014లో తెలంగాణ నూతన రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ధరణి పోర్టల్లో తెలంగాణ పాస్ బుక్ కోసం మండలంలో పలుమార్లు దరఖాస్తు కూడా పెట్టుకున్నామని తెలిపారు.ఈ ప్రాంతం గుండా ఓ ఆర్ ఆర్ రోడ్డు మంజూరు అవ్వడం తో అప్పటి పాలక వర్గాల పాలకులు ఈ ప్రాంతంపై ఈ భూములను ఆక్రమించుకోవాలని తలంపుతో 2017లో ఈ ప్రాంతంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వస్తుందని బూటకపు వార్తలు ప్రచారం చేసి అప్పటి ఎమ్మార్వో కు ఈ భూమి యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

దీనిపై మేమంతా స్పందిస్తూ అప్పటి నుండి గౌరవ తహశీల్దార్లను కలిసి మాకు న్యాయం చేయాలని అభ్యర్థిస్తూ పలుమార్లు విన్నవించుకోవడం జరిగింది.



ఈ భూమిలో నుండి ఓ ఆర్ ఆర్ వెళ్లడం ద్వారా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం కూడా ఇవ్వడం జరిగిందని,ఈ భూములను నమ్ముకొని ఉన్న మా దళిత కుటుంబాలకు మీరు దయ తలచి ఆ భూములకు సంబంధించిన తెలంగాణ పాస్ బుక్కులు, యాజమాన్య హక్కులు మాకు కల్పించాల్సిందిగా మా శాసనసభ్యులను కూడా ప్రాదేయ పడడం జరిగినది, కానీ మాకు న్యాయం జరగడం లేదని, తమ పేర్లు భూ మాత లో పొందుపర్చి తమకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శోభన్ బాబు,భీమారం గ్రామ భూ పోరాట సమితి అధ్యక్షులు సంగాల కోటేశ్వర్,సెక్రేటరి సంగాల పరమేశ్, కోశాధికారి సంగాల పాల్,ఉపాధ్యక్షులు సంగాల యాదగిరి, జాయింట్ సెక్రటరి సంగాల కిషన్, జాయింట్ ట్రేజరర్ సంగాల క్రాంతి కు మార్, కార్యవర్గ సబ్యులు సంగాల యూద, సంగాల జయ ప్రకాష్, సంగాల రమేష్, సంగాల బుజ్జమ్మ,సంగాల శుశీల,సంగాల నిర్మల,సంగాల రాజేష్, సంగాల మాణిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి : సీఐ

నవతెలంగాణ-శాయంపేట

డిసెంబర్ 31 వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని పరకాల రూరల్ సీఐ పి. రంజిత్ రావు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లోని తన ఛాంబర్ లో సోమవారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వవద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రిపుల్ రైడింగ్ కు అనుమతి లేదన్నారు. డిసెంబర్ 31 వేడుకలను పురస్కరించుకొని ప్రతి గ్రామంలో పోలీసులతో తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం మత్తులోనే తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో ప్రాణ నష్టం వాటిల్లుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఉండాలని అన్నారు. యువకులు మద్యం సేవించి రోడ్లపై ఉండవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్(ఎస్ హెచ్ ఓ)వై సుధాకర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర సందర్భంగా కాజీపేట్ ప్రజలకు భద్రతాపరమైన ముఖ్య మైన అంశాలను సూచించారు. అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది అని మోటార్ సైకిల్స్ అతి వేగంగా అతి శబ్దంతో రాష్ డ్రైవింగ్ చేసిన ట్రిపుల్ డ్రైవింగ్ చేసిన కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అన్నారు. ఎలాంటి చిన్న గొడవలకు దిగిన కఠినంగా యాక్షన్ తీసుకొనడం జరుగుతుంది అన్నారు. ఎక్కడ అయిన రాత్రుళు గుమి గూడి బహిరంగ ప్రదేశాల్లో తాగడం నిషేధం అని చెప్పారు నిబంధనలు లభిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బట్టల బజారు బ్రిడ్జిని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నందున ప్రాణాలు పోయే అవకాశం ఉన్నందున భారీ కెట్స్ తో మూసివేయడం జరుగుతుంది అన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రతి జంక్షన్ లోనూ పోలీసు నిఘా బందోబస్తు ఉంటుంది అని తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ పోరాటాలు నిర్వహిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి అన్నారు సోమవారం నేడు నల్గొండలో జరిగే సీపీఐశత వార్షికోత్సవ ప్రారంభ సభ కు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 9 వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి మాట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈబహిరంగ సభకు జిల్లా నుండి సీపీఐ నేతలు బయలుదేరి వెళ్ళామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, తండా సందీప్, వీరవెల్లి రవి, ఎండీ.ఫాతిమా, మేక వీరన్న, కేదాసు రమేష్, ఎండీ.మహమూద్ చిదిరాల జ్ఞానేశ్వర్‌లు పాల్గొన్నారు.

శత వార్షికోత్సవ సభకు తరలిన నేతలు

నవతెలంగాణ-తొర్రూరు

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక లక్ష మందితో జరుగుతున్న శతవార్షికోత్సవ ప్రారంభ బహిరంగ సభకు సీపీఐ నేతలు బయలుదేరి వెళ్లారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా భిక్షపతి, సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సాయిరెడ్డి, నరసింహారెడ్డి, వీరన్న, మంగళపల్లి మల్లయ్య, యాకయ్య, బొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వీరోజు శంకరయ్యకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం:

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ వెంకట్రాంపురం గ్రామ కమిటీ సీనియర్ నాయకులు వీరోజు శంకరయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుది శ్వాస విడిచారు. ఆయన మతి పట్ల సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఆవునూరి మధు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, రామచంద్రుల మురళిలు శంకరయ్య భౌతిక కాయంపై ఎర్రజెండాను కప్పి విప్లవ జోహార్లు అర్పిస్తూ సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో వారు మాట్లాడుతూ తుది శ్వాస వరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం తన శక్తి మేరకు న్యూడెమోక్రసీ పార్టీలో పని చేశాడన్నారు. శంకరయ్యకు విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధు మిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. ఈసంతాప కార్యక్రమంలో నాయకులు రామగిరి భిక్షం, తోకల వెంకన్న, టి.వీరభద్రం, కె.సారంగపాణి, ఎస్.రాకేష్, దొడ్డి తిరుమలేష్, కొండ సాయమ్మ, బండి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాప్ సీజ్

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని కవిత హాస్పిటల్ లోని సిద్ధార్థ మెడికల్ షాప్ లైసెన్స్ ను సోమవారం జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ఉమరాణి సస్పెండ్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. పార్మసిస్ట్ లేకుండా మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు పార్మాసిస్ట్ లేకుండా మెడిసిన్ అమ్ముతుండగా తనిఖీ చేసి ఐదు రోజులు మెడికల్ షాప్ లైసెన్స్‌ను డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎస్.ఉమరాణి సస్పెండ్ చేశారు. ఈవిషయమై సంబంధిత అధికారికి నవతెలంగాణ ఫోన్ చేయగా అందుబాటులో లేరు.

పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఎస్సై ఎస్‌కే.రియాజ్‌పాషా

నవతెలంగాణ-గార్ల:

పదవ తరగతి విద్యార్థులు ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకొని వంద శాతం ఫలితాలు సాధించాలని ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా కోరారు. హైదరాబాద్‌కు చెందిన ముస్లిం మైనారిటీ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో స్థానిక బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న ఇరవై మంది పదవతరగతి విద్యార్థులకు నేటి నుంచి పబ్లిక్ పరీక్షలు ముగిసేంత వరకు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ అందించే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలకు ముందు విద్యార్థులకు మానసిక, శారీరక ధృఢత్వాన్ని అందించి వారి విద్యకు తోడ్పాటును అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు,పాఠశాలకు,ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం మాచర్ల సుందర్‌కుమార్, ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు, ఎం.సురేందర్‌రెడ్డి, పి.వెంకటరెడ్డి, పీఎస్.స్వామి, వి.అశ్విని, ఎం.మంగయ్య తదితరులు ఉన్నారు.

అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బీజేపీ కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి, ఇడంపాక శ్రీశైలం పార్టీ జిల్లా నాయకులు, మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ హోం శాఖామంత్రి అమిత్ షాను వెంటనే భర్త రఫ్ చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసునూరి రాజమల్లు, మాజీ జడ్పీటీసీ సువర్ణపాక పుల్లక్క, రామ్ సింగ్, తోలెం నిర్మల, మండల అధ్యక్షులు ఈసం రామస్వామి, సువర్ణపాక నరసయ్య (బాబీ), సుధాకర్, గట్టి సాంబయ్య, మేడ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈసం అమర్‌నాథ్‌కు సన్మానం



నవతెలంగాణ-కొత్తగూడ

2024 డిసెంబర్ 28, 29 తేదిలలో విజయవాడ కేబీఎన్ కళాశాల కొత్తపేట ఆవరణలో కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో కొత్తగూడ మండలం ముస్మి గ్రామానికి చెందిన కవి, రచయిత ఈసం అమర్‌నాథ్ కు ప్రతినిధిగా పాల్గొనే అవకాశం కల్పించడం జరిగింది. అలాగే యువకలాల సమ్మేళనం, వివిధ కవితా ప్రక్రియలలో పాల్గొని ప్రతిభ కనబరిచినందుకు ప్రముఖ సినీ, గేయ రచయితలు భువనచంద్ర, కొసరాజుల చేతుల మీదుగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచందు, లెనిన్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-పెద్దవంగర:



అక్రమంగా నిల్వ ఉంచిన 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం బొమ్మకల్ పరిధిలోని అవుసలి తండాలో నిర్వహించిన సోదాల్లో రూ. 80 వేల విలువచేసే 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, దయ్యం బండ తండాకు చెందిన మడోతు కళ్యాణ్, మడోతు వినోద్‌లు ఇరువురు కలిసి మండల పరిధిలోని పలు గ్రామాల్లో పీడీఎస్ బియ్యం సేకరించి, హైదరాబాద్‌కు తరలించడానికి నిల్వ చేయగా, విశ్వసనీయ సమాచారం మేరకు జరిపిన సోదాల్లో పోలీసులకు పట్టుబడ్డారు. సదరు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్

నవతెలంగాణ-గూడూరు



భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖామంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఐఎలెల్‌న్యూ డెమోక్రసీ కొత్తగూడ, గూడూరు, గంగారం సబ్ డివిజన్ కార్యదర్శి, ఇడంపాక శ్రీశైలంలు మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై రాజ్యసభలో బిజెపి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు సరికాదన్నారు. రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూ డేమోక్రసీ జిల్లా నాయకులు గజ్జి లింగన్న, వెనక భరత్, సబ్ డివిజన్ కమిటీ నాయకులు కొట్టెం అచ్చన్న, కొట్టెం వజ్జయ్య కాడబోయిన నరసయ్య, అడ్డూరి వెంకన్నలు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం..

శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.

నవతెలంగాణ-మహబూబాబాద్



బీసీల అభివృద్ధి, అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. సోమవారం శనిగపురంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్వహించిన విలేకరుల సమావేశంలో శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ పదేళ్ల తమ పాలనలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసిన బీఆర్ఎస్ ఇప్పాల బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధికోసమే కల్వకుంట్ల కవిత బీసీల పాట పాడుతున్నారని ఎద్దేవాచేశారు. సమైక్య రాష్ట్రంలో ఉన్న రిజర్వేషన్లను కుదించి స్థానిక సంస్థల్లో బీసీల అధికారాన్ని నామమాత్రం చేసిన పాపం బీఆర్ఎస్‌దేనని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ కులగణన ద్వారా బీసీ హక్కులకు జీవం పోసిన ఘనత రేవంత్ సర్కారుదే అని కితాబిచ్చారు. బీసీలపై కపటప్రేమ ఒలకబోస్తున్న ఆయా పార్టీలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో బీసీలను అధ్యక్షులుగా ప్రకటించే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చేది బీసీల పాలనా యుగమే అని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బీసీ నాయకులు ఆకుల మల్లిఖార్జున్, గంద్రాతి మల్లేష్, బుర్రి రవి, దాసరి నరేష్, పద్మం గోపాల్, శ్రీసాయి పిట్టల తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలి: టీపీటీఎఫ్



ఎంపీడీవో బాలరాజుకు వినతి

నవతెలంగాణ-నెల్లికుదురు

సమగ్ర కుటుంబ సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యునరేషన్ చెల్లించి ప్రభుత్వ ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై కేజీబీవీలకు పంపవద్దని కోరినట్లు టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు వై.యాకయ్య తెలిపాడు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ బాలరాజుకువినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొన్న సిబ్బందికి రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని కోరినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయి నెల గడుస్తున్న సర్వే విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నేటి వరకు రెమ్యునరేషన్ చెల్లించకపోవడం శోచనీయమని, నిధులు వెంటనే విడుదల చేసి సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించడం తప్ప, ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ఫలితం ఉండదని వెంటనే ఎస్-ఎస్ఎ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం వారి సమ్మెను విరమింప చేసే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, సంపత్ కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తా...

తహసీల్దార్ డి.సైదులు

నవతెలంగాణ-మర్రిపెడ



విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ విద్యార్థుల సమస్యలను జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోతానని మరిపెడ మండల తహసిల్దార్ డి.సైదులు తెలిపారు. సోమవారం విద్యార్థి సంఘం నాయకులు తహసీల్దార్‌ను కలిసిన సందర్భంగా ఆయన ఈ విధంగా స్పందించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, కస్తూరిబా గాంధీ విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ప్రభుత్వం విచారణ జరిపి విద్యార్థులకు పాఠాలు బోధించే విధంగా ఏర్పాటు చేయాలని, సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, మరిపెడ (బంగ్లా) ఆర్టీసీ బస్టాండ్ పనులు వేగవంతం చేయాలని, గర్ల్స్ కాలేజీ హాస్టల్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, మోడల్ పాఠశాల, ఠాగూర్ కళాశాల బస్టాండ్ సెంటర్‌కు వచ్చేటువంటి ఆడపిల్లలను ఆకతాయిల ర్యాగింగ్‌ను అరికట్టాలని వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాలను తహసీల్దార్‌కు అందించారు. ఈకార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు పెద్ద బోయిన వీరబాబు, అక్షిత్, చరణ్, మణికుమార్, మణికృష్ణ ఫర్హాన్, దివ్య, అఖిల, జోష్ణ శృతి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులకు బీసీ రాజ్యాధికార సమితి సంఘీభావం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాద్ జిల్లాలో సమగ్ర శిక్ష అభినయ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ధర్నాకు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి, మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, ముంజాల రాజేందర్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్ గాడ్గేలు పాల్గొని ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.

మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో.. సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు సోషల్ టీచర్స్ ఫోరమ్ సోషల్ టాలెంట్ టెస్ట్‌ను స్థానిక మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల విద్యా శాఖాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. ఇప్పుడున్న పోటీ పరీక్షలలో సులువుగా రాణించాలంటే వివిధ సామాజికాంశాలతో కూడిన సాంఘీక శాస్త్రాన్ని చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈటాలెంట్ టెస్ట్‌లో పోగుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అక్షయ్, అశోక్‌లు జిల్లా స్థాయి టాలెంట్ పోటీలకు ఎంపికైనట్లు సోషల్ టీచర్స్ నిర్వాహకులు మర్రి రాంబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ఇన్‌ఛార్జ్ హెడ్మాస్టర్ రేగా పాపారావు, విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రవీణ్‌కు పరుపాటి పరామర్శ..

రూ.5 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని టిఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని చర్లపాలెం గ్రామంలో బాధిత యువకుడు ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని గ్రామంలో పరామర్శించి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగుకుమార్‌గౌడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల మధుకర్‌రెడ్డి, లేతాకుల సుధాకర్‌రెడ్డి, పరుపాటి రవీందర్‌రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

తొర్రూరు మండలంలో ఉన్న విజయ పాల డైరీలో పెండింగ్ బిల్లులను చెల్లించాలని తొర్రూరు డైరీ ఛైర్మన్ రాసాల సమ్మయ్య, మేనేజర్ వెంకటనారాయణలు కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ విజయ డైరీ ఛైర్మన్ అమిత్‌రెడ్డి, తెలంగాణ విజయ డైరీ ఎండీ కె.చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి పాల కేంద్రంలో ఉన్న సమస్యలలు పరిష్కరించాలని,పెండింగ్ బిల్లులు చెల్లించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం పాల శీతలీకరణ కేంద్రం-2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వైస్‌ఛైర్మన్‌లు గౌడిచర్ల మధు, మద్దుల సుధాకర్, జనరల్ సెక్రటరీ సాదు ప్రభాకర్‌రెడ్డి, దంతాలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవా పోటీలు

నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవా పోటీ పరీక్ష మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈపోటీ పరీక్షల్లో విజేతలను ఎంఈఓ రవికుమార్ అభినందించారు ఈపోటీ పరీక్షలకు మండల సోషల్ ఫోరం కన్వీనర్ డాక్టర్ జి.చంద్రమౌళి నిర్వహించారు. మండలంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చందా, ఉమారాణి, సులోచన, రవి, అశోక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివలు పాల్గొన్నారు. ఈపరీక్షలో ప్రథమ స్థానం బి.సావిత్రి జడ్పీహెచ్ఎస్ పొనుగోడు, ద్వితీయ స్థానం డి.దేవేందర్, బాలుర ఉన్నత పాఠశాల గూడూరు, తృతీయ స్థానం జి.దివ్య, ఎంజేపీ గురుకులం గూడూరు నిలిచారు. గెలుపొందిన విద్యార్థులు జనవరి 4న మహబూబాబాద్‌లో జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవా పరీక్షల్లో పాల్గొననున్నట్లు తెలిపారు



సదరం స్లాట్లకు మీ-సేవా సెంటర్‌లలో బుక్ చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

జనవరి-2025 మాసంలో జరిగే సదరం క్యాంపుల గురించి 31వ తేదీ(నేడు మంగళవారం) మధ్యాహ్నం 12 గంటలకు అన్ని మీ-సేవా సెంటర్లలో స్లాట్లు ప్రారంభమగునని డీఆర్డీ ఏపీడీ మధుసూదన్ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత స్లాట్ బుక్ చేసుకునే వారికి వచ్చిన తేదీన సదరం క్యాంపు జరిగే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు హాజరుకావాలని తెలిపారు.

గిరిజన తండాల్లోని సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- కురవి

మండలంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే సోమవారం నిర్వహించారు. ఈసర్వేలలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని ఈ సమస్యలను గిరిజన సంఘం కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కార్యాలయంలో ఆర్ఐకి వినతి పత్రం అందజేశారు. అనంతరం గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ సమస్యలను ఆర్ఐకి దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా కిషన్ మాట్లాడుతూ అధికారులు వెంటనే సమస్యలు పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం కురవి మండల అధ్యక్షులు బానోతు దేవానాయక్, భూక్యా రాజేందర్‌నాయక్, బీకు నాయక్, దేవ్‌సింగ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో సోషల్ స్టడీస్ ప్రతిభాపాటవా పరీక్ష స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం నిర్వహించారు. ఈయొక్క టాలెంట్ టెస్ట్‌లో తొర్రూరు మండలంలోని అన్ని గవర్నమెంట్ హైస్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈటాలెంట్ టెస్టులో మొదటి స్థానంలో కంఠాయపాలెం హైస్కూల్‌కు చెందిన రిషిక, నవ్యశ్రీలు గెలుపొందారని కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. జనవరి 4వ తేదీన జరిగేటువంటి జిల్లా సాంఘిక శాస్త్ర ప్రతిభపాటవా పరీక్షలో వీరు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలు, డి.శంకర్, కె.అనంతరెడ్డి, ఎండీ.యాకుబ్ అలీ, పి.నాగరాజు, రాధాదేవి, కవిత, పి.శ్రీనివాస్, డి.చంద్రమౌళి, డి.యాకస్వామి, భూపాల్, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

సోషల్ టాలెంట్ టెస్ట్‌లో మోడల్ స్కూల్ ప్రథమ స్థానం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలోని పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ సోమవారం నిర్వహించారు. టీఎస్ మోడల్ స్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థి జి.సాయి ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచాడు. జడ్పీహెచ్ఎస్ మరిపెడ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి దామోదర్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈసందర్భంగా ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి జి.సాయిని మరిపెడ ఎంఈఓ అనితాదేవి అభినందించారు. ఆమె చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో జరిగే సోషల్ టాలెంట్ టెస్ట్‌కు ఈ విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఓ అనితాదేవి తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలోని అన్ని హైస్కూళ్లలో సోషల్ సబ్జెక్ట్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ రావుల నవీన్ రెడ్డి కుమారుడు అభయ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తిమ్మంపేట గ్రామంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఆల్‌ఇన్ వన్ పుస్తకాలను రావుల నవీన్‌రెడ్డి పదవ తరగతి పిల్లలందరికీ 35 ఆల్ ఇన్ వన్ పుస్తకాలు అందజేశారు. ఈకార్యక్రమంలో మహబూబాద్ జిల్లా డీఈవో రవీందర్‌రెడ్డి, ఎంఈఓ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లయన్స్ క్లబ్ బాధ్యులు డాక్టర్ చంద్రశేఖర్,లక్కాకుల సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, మారం సమ్మిరెడ్డి , ప్రేమ్‌కుమార్, చింతా కరుణాకర్, పరాంకుశం శ్రీహరి, లయన్స్ మిత్రులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-కొత్తగూడ

రాష్ట్రవ్యాప్తంగా ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న 2012 మంది కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఇటీవల ఐటీడీఏ ఏటూరునాగారం, భద్రాచలం, ఉట్నూరు, మన్ననూరు కార్యాలయం ఎదుట సమాన పనికి సమాన వేతనం కలిపించాలంటూ నిరవధిక సమ్మెలు కొనసాగుతూ ఉండడం వలన గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందని, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలో సిలబస్ పూర్తి కావడంలో జాప్యం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం గిరిజన సంక్షేమ శాఖలో పదవ తరగతి ఉత్తమ ఫలితాలు అందించడంలో సీఆర్‌టీల కృషి ఎంతో ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం, సంబంధిత అధికారులు, కాంట్రాక్టు ఉపాధ్యాయుల శ్రమ దోపిడిని గుర్తించి వారి డిమాండ్లను పరిష్కరించి, గిరిజన విద్యార్థులకు న్యాయం చేకూర్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆట జిల్లా నాయకులు రేగ పాపారావు, మద్దెల సారయ్య, చుంచ కొమ్మాలు, అల్లం వెంకటయ్య, విజయలక్ష్మి, సరస్వతి, విజయలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత

నవతెలంగాణ-పెద్దవంగర:



గ్రామాల్లోని యువత మత్తు పదార్థాలకు, సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండాలని ఏఎస్సై విజయ రాజు అన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి వడ్డెకొత్తపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక రుగ్మతలను నిర్మూలించి, శాస్త్రీయ ధృక్పథంతో కూడిన అవగాహన కల్పించేందుకు యువత, విద్యార్థులు, స్వచ్ఛంధసంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పోలీసులు సంతోష్, విజయ్, కళ్యాణ్, హరీష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.